ఈనాడు
పశ్చిమ గోదావరి

ఆదివారం 27 ఆగస్టు 2017 | 16 పేజీలు

కొలువుదీరిన బొజ్జగణపయ్య




జిల్లాలో గణేశ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. పట్టణాలు, పల్లెల్లో వాడవాడలా మండపాల్లో వినాయక విగ్రహాలను కొలువుదీర్చి ప్రత్యేకంగా అలంకరించి భక్తులు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. భీమవరం అభయాంజనేయ స్వామి కూడలిలో విష్ణుమూర్తి దశావతారంలో కొలువుదీరిన భారీ గణపతి చిత్రమిది.

అందరివాడికి
ఆత్మీయ సత్కారం
మధ్యపేజీల్లో

అగ్నిపరీక్ష

ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభం అనంతరం తొలి రెండునెలల పుణ్యకాలం కాస్తా ఉపాధ్యాయ బదిలీలపై చర్చలతోనే గడిచిపోయింది. తీరా ఒక చోటు నుంచి బదిలీ అయిన వారి స్థానంలో మరొకరు రాలేదు. దానికి తోడు ఉన్న ఖాళీలు భర్తీకి నోచుకోలేదు. ఆ ప్రభావం విద్యార్థులపై పడింది. బదిలీల ప్రక్రియ ముగిసి అప్పుడే నెలరోజులు పూర్తయినా పాఠ్యాంశాల బోధన ముందుకు సాగడం లేదు. మరో వైపు పరీక్షలు ముంచుకొస్తున్నాయి. ఇప్పటికే ఎఫ్‌ఏ I పరీక్షలు ఏదో మమ అనిపించారు. సోమవారం నుంచి ఎఫ్‌ఏ 2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. సెప్టెంబరు 11 నుంచి 18 వరకు తొలి సంగ్రహణాత్మక (ఎస్‌ఏ-I) పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇవి విద్యార్థులకు అగ్ని పరీక్షలాంటివి.



జిల్లాలో ఖాళీల పరిస్థితిని పరిశీలిస్తే..

డివిజన్	రిలీవర్ లేక కొనసాగుతున్నవారు	భర్తీ కాని పోస్టులు
కొయ్యలగూడెం	25	103
ఏలూరు	01	-
భీమవరం	15	05
తణుకు	10	11
తాడేపల్లిగూడెం	25	17
మొత్తం :	76	136

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) బోధనా విధానం అమలు నేపథ్యంలో గతేడాది సంగ్రహణాత్మక పరీక్షల జవాబు పత్రాలను బాహ్య మూల్యాంకనం చేశారు. ఇదే సందర్భంలో ప్రశ్నపత్రాల పంపిణీ, పరీక్షల నిర్వహణ ప్రక్రియలో అక్కడక్కడా లోపాలు బహిర్గతం అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఒకే ప్రశ్నపత్రం సరఫరా జరగడంతో కొన్నిచోట్ల అవకతవకలు జరిగాయన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. దానికి తోడు పరీక్షలకు సంబంధించి పాఠ్యాంశాలు పూర్తికాలేదు. గురువుల ఖాళీల భర్తీ కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్‌ఏ 1 పరీక్షలు ఎంత వరకు సమర్థంగా (మిగతా 2లో)



శిథిలమైన తూర్పు కుక్కిలేరు అవుట్ స్లూయిజ్

భూములు నిస్సారం..
సాగు భారం

- పనిచేయని అవుట్‌ఫాల్ స్లూయిజ్‌లు
- తీరంలో చౌడుబారుతున్న పొలాలు
- అధికారుల పాపం.. రైతుకు శాపం



చౌడు బారిపోవడంతో ఖాళీగా పంట భూములు

నరసాపురం పురపాలకం, న్యూస్‌టుడే

రెండు పంటలు పండాల్సిన భూములు అవి.. కొంత కాలంగా ఒక పంటతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. నరసాపురం నియోజకవర్గంలోని తీర గ్రామాల్లో ఏటా ఇదే పరిస్థితి. వర్షం కురిసినా.. గోదావరికి వరదలు వచ్చినా తీరంలోని 15 గ్రామాల్లో వేలాది ఎకరాలు ముంపు బారిన పడతాయి. ముంపు త్వరగా లాగితే కొంత ఆయకట్టు తేరుకుంటుంది. లేకుంటే రైతు పెట్టుబడి, కష్టం నీటి పాలవుతుంది. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు.. అధికారుల పాపమే. చేలు ముంపు బారిన పడిన ప్రతిసారి అధికారులు, నాయకులు పరామర్శకు వస్తారు.. అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తారు.. నాయకులు హామీలు ఇస్తారు. అయినా మరో ముంపు వచ్చేవరకు సమస్యలు పరిష్కారం కావు. తీర ప్రాంతంలో ఈస్ట్ కుక్కిలేరు, దర్భరేవు, వెస్ట్ కుక్కిలేరు డ్రెయిన్ల పరిధిలో వేలాది ఎకరాల ఆయకట్టు నిస్సారంగా మారడంతో సార్వా పంట వేయలేక ఖాళీగా వదిలి వేయాల్సి వస్తోంది. ఇందుకు కారణాలు తెలిసినా (మిగతా 2లో)

భూములు నిస్సారం.. సాగు భారం

(మొదటిపేజీ తరువాయి) అధికారులు, పాలకులు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నరసాపురం నియోజక వర్గంలోని తీర ప్రాంత గ్రామాల్లో మురుగునీటిని మళ్లించడంలో ఈస్ట్ కుక్కలేరు, దర్భరేవు, వెస్ట్ కుక్కిలేరు డ్రెయిన్లది కీలకపాత్ర. బియ్యపుతిప్ప, వేములదీవి తూర్పు, వేములదీవిపడమర, మర్రితిప్ప, దర్భరేవు, రాజుల్లంక, లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్ళు, ఎల్‌బీచర్ల, సారవ, మోడి, పసలదీవి, లక్ష్మణేశ్వరం, వైఎస్‌పాలెం, కొత్త కాయలతిప్ప, పేరుపాలెం, ముత్యాలపల్లి తదితర గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల్లోని మురుగునీటిని గోదావరిలోకి మళ్లించడంలో ఈ డ్రెయిన్లు, వాటి అవుట్‌పాల్ స్లూయిజ్‌లు ఉపయోగపడుతున్నాయి. డ్రెయిన్లలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు స్లూయిజ్‌ల ద్వారా గోదావరిలోకి మళ్లుతుంది. గోదావరిలో నీటిమట్టం ఎక్కువగా ఉన్నప్పుడు ఉప్పునీరు పంట చేలకు చేరకుండా ఈ స్లూయిజ్‌లు మూత పడతాయి. ఈ తలుపులను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటి పనితీరును మెరుగుపర్చాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఈస్ట్ కుక్కిలేరు అవుట్‌పాల్ స్లూయిజ్ పూర్తిగా దెబ్బతినగా, దర్భరేవు డ్రెయిన్ తలుపులు పర్యవేక్షణ కొరవడంతో మరమ్మతులకు గురవుతున్నాయి. కొంత కాలంగా తలుపులు పనిచేయడం మానేశాయి. స్లూయిజ్‌ల విషయంలో మురుగునీటి పారుదల, ఏటిగట్ల పరిరక్షణ విభాగాల మధ్య సమన్వయ లోపం కనిపిస్తోంది.

దర్భరేవు డ్రెయిన్



నరసాపురం మండలం దర్భరేవు వద్ద గోదావరి నుంచి మొగల్తూరు మండలం ముత్యాలపల్లి ఉప్పుటేరు వరకు సుమారు 10 కిలో మీటర్లు విస్తరించి ఉంది. దీని ఆయకట్టులో సుమారు 11 వేల ఎకరాల పంట భూములున్నాయి. దర్భరేవు డ్రెయిన్‌ను ఆధునికీకరణ చేశారు. అవుట్ స్లూయిజ్ తలుపులు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల నిర్వహణ లేకపోవడం, కొంత మంది తలుపులు ఎత్తివేయడంతో మరమ్మతులకు లోనై మురుగు దిగకపోగా, ఉప్పునీరు ఎదురు ప్రవహించి పంట భూములు చౌడుబారిపోతున్నాయి. దీంతో ఎల్‌బీచర్ల, సారవ, మోడిలలో చాలా చోట్ల సార్వా సాగుకు నాట్లు వేయకుండా వదిలేశారు. వారం రోజులు కిందట అవుట్ స్లూయిజ్ తలుపులకు మరమ్మతులు చేపట్టారు.

వెస్ట్‌కుక్కిలేరు



వెస్ట్‌కుక్కిలేరు డ్రెయిన్ నరసాపురం, మొగల్తూరు మండలాల్లో 11 కిలో మీటర్లు మేర విస్తరించి ఉంది. దీనిలో పలు బోదెలు కలుస్తున్నాయి. ప్రధానంగా ఇది ఉప్పునీటి భూముల ప్రాంతాల్లో ఉంది. మూడేళ్ల కిందట ఈ డ్రెయిన్ అవుట్ స్లూయిజ్‌కు నూతన నిర్మాణాలు చేశారు. ప్రస్తుతం ఇబ్బందులులేవు.

ఈస్ట్ కుక్కిలేరు డ్రెయిన్

నరసాపురం మండలం బియ్యపుతిప్ప గోదావరి నుంచి వేములదీవి తూర్పు, వేములదీవి పడమర వరకు 3.7 కిలోమీటర్ల మేర ఈస్ట్ కుక్కిలేరు డ్రెయిన్ విస్తరించి ఉంది. దీని పరిధిలో 4 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈస్ట్‌కుక్కిలేరు బియ్యపుతిప్ప వద్ద గోదావరిలో కలిసే చోట అవుట్‌పాల్ స్లూయిజ్ పూర్తిగా శిథిలమైంది. దీంతో మురుగు గోదావరిలోకి దిగకపోగా ఉప్పునీరు పోటెత్తి పంట భూములు చౌడు బారుతున్నాయి.

➡ స్లూయిజ్ నిర్మిస్తారు భూములు బంగారమయం అవుతాయని పదేళ్లుగా ఎదురుచూడటమే తీర ప్రాంత రైతుల వంతైంది. ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు జరగక ఏటా నష్టాలకు గురవుతున్నారు.

ప్రధానంగా తీరంలో ఆధునికీకరణ పనులు చేపట్టిన ఈస్ట్ కుక్కిలేరు బియ్యపు తిప్ప వద్ద గోదావరిలో కలిసేచోట అవుట్‌పాల్ స్లూయిజ్ పూర్తిగా శిథిలమైంది. పలుచోట్ల కాలువకు అడ్డుగా కట్టలు నిర్మించడంతో ప్రవాహానికి అడ్డుపడి మురుగునీటి పారుదలకు ఆటంకంగా మారింది. 2007లో ఏటిగట్ల ఆధునికీకరణలో భాగంగా ఈస్ట్ కుక్కిలేరు డ్రెయిన్ అవుట్‌పాల్ స్లూయిజ్ నిర్మాణానికి రూ.85 లక్షలు మంజూరయ్యాయి. అప్పటినుంచి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

పొంచి ఉన్న ప్రమాదం



బియ్యపుతిప్ప వద్ద శిథిలమైన స్లూయిజ్ పునర్నిర్మించకపోతే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఏటిగట్టు తెగిపోయే ప్రమాదం ఉంది. నిత్యం భయం భయంగా గడుపుతున్నాం. వరదలు, పోటు సమయాల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నాం.

- కొల్లాటి కోటేశ్వరరావు, బియ్యపుతిప్ప

భూసారం కోల్పోతోంది



స్లూయిజ్ శిథిలమవ్వడంతో గోదావరిలోకి మురుగు దిగకపోగా ఉప్పునీరు పంట పొలాల్లోకి ప్రవేశించి భూమి సారం కోల్పోతోంది. పంట భూముల కన్నా డ్రెయిన్ నీటిమట్టం హెచ్చులో ఉండటం మురుగు లాగకపోవడంతో చాలా చోట్ల రైతులు సార్వా నాట్లకు దూరమయ్యారు.

-కటకంశెట్టి మాణిక్యాలరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు

ఏళ్లతరబడి ఇబ్బందులు తప్పడంలేదు



బియ్యపుతిప్ప వద్ద అవుట్ స్లూయిజ్ నిర్మాణం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నాం. ఏటా విపత్తులు, పోటు సమయాల్లో ఉప్పునీరు ఎదురు ప్రవహించి పంట భూముల్లోకి ప్రవేశిస్తుంది. దీంతో భూములు నిస్సారంగా మారి ఆర్థికంగా నష్టపోతున్నాం. నిర్మాణాలకు చర్యలు చేపట్టాలి.

- కొండేటి శ్రీనివాసరావు, వేములదీవిపడమర

అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం



రైతులు పడే ఇబ్బందులను చూసి ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అవుట్ స్లూయిజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేపడుతున్నారు.

- దేవిరెడ్డి రామారావు, అధ్యక్షుడు, వేములదీవి నీటిసంఘం

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం

ఈస్ట్ కుక్కలేరుపై బియ్యపుతిప్ప వద్ద అవుట్‌పాల్ స్లూయిజ్ శిథిలావస్థకు చేరిన విషయాన్ని ఏటిగట్ల పరిరక్షణశాఖ ఏఈ కెవీ సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా.. వీటి నిర్మాణాలకు రూ.1.05 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. మళ్లీ ప్రతిపాదనలు సవరించి పంపుతున్నాం. నిధులు మంజూరు కాగానే నిర్మాణాలకు చర్యలు చేపడతామన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా న్యాయమూర్తి జి.సునీత

బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయంతో కృషి

ఏలూరు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణ కోసం నియమితులైన ప్రత్యేక అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికారసంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.సునీత సూచించారు. పోలీసుశాఖలో నియమితులైన ప్రత్యేక అధికారులకు, బాలల సంరక్షణ సమితుల సభ్యులకు శనివారం ఏలూరు న్యాయసేవాసదన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన న్యాయమూర్తి సునీత ప్రసంగిస్తూ నిరాదరణకు గురైన, నేరారోపణలున్న బాలల పట్ల అధికారులు ప్రేమపూర్వకంగా వ్యవహరించి పరివర్తన కలిగించి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.గోపి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి సి.రమాదేవి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.శైలజ, అదనపు ఎస్పీ (అపరేషన్స్) మహేష్‌కుమార్, ఏలూరు ట్రాఫిక్ డీఎస్‌పీ ఎ. శ్రీనివాసరావు, ఏలూరు డీఎస్పీ జి. వెంకటేశ్వరరావు, న్యాయవాదులు కూన కృష్ణారావు, మాణిక్యవీణ తదితరులు ప్రసంగించారు.

అగ్నిపరీక్ష

(మొదటిపేజీ తరువాయి)జరుగుతాయన్నదే ప్రశ్నార్థకం.

భర్తీ కాని ఖాళీలు ... హేతుబద్ధీకరణ తర్వాత పాఠశాలల్లో మిగిలిన ఖాళీల భర్తీ జరగాల్సి ఉంది. బదిలీలు జరిగినా ప్రత్యామ్నాయం (రిలీవర్లు) లేక కొందరు ఇంకా పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు. దీంతో వర్గోన్నతి పొందిన ప్రాథమికోన్నత పాఠశాలల్లో కొన్నిచోట్ల కీలకమైన భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, హిందీ, గణితం తదితర పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఉన్న సిబ్బందితో బోధన కొనసాగించలేక, ఖాళీలను సర్దుబాటు చేయలేక సతమతం అవుతున్నామని విద్యాశాఖ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఉదాహరణకు కొయ్యలగూడెం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో దాదాపు 103 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వారిలో బదిలీ అయినా రిలీవర్లు లేక 25 మంది ఎక్కడివారక్కడే కొనసాగుతున్నారు. వీరిలో హిందీ పండితులే 10 మంది వరకు ఉన్నారు. మొత్తం మీద డివిజన్ పరిధిలో పరిశీలిస్తే ఎస్‌ఏ తెలుగు - 12, హిందీ 5, ఆంగ్లం 9, గణితం 9, భౌతిక శాస్త్రం 10, జీవశాస్త్రం 10, సాంఘికశాస్త్రం 19 ఖాళీలు ఉన్నాయి. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోస్టులు 7 చోట్ల ఖాళీగానే ఉండడం గమనార్హం. జిల్లాలోని మిగిలిన డివిజన్లలోనూ ఇదే పరిస్థితి నెలకొందని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికశాతం పాఠశాలల్లో పాఠ్యాంశాల బోధన మందకొడిగా ఉందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నిర్మాణాత్మక మూల్యాంకనం పరీక్షలు మాట అటుంచి సంగ్రహణాత్మక మూల్యాంకనం పరీక్షలు గట్టెక్కేదెలాగో తెలియక ఉపాధ్యాయులు తర్జనభర్జనలు పడుతున్నారు. అందులోనూ ఆగస్టు నెలలో వరుస సెలవులతో బోధనకు మరింత ఆటంకం ఏర్పడింది.

గతేడాది 39 శాతం అనుత్తీర్ణత

విద్యాశాఖ గణాంకాల ప్రకారం గతేడాది జరిగిన ఎస్‌ఏ 1 పరీక్షల్లో 6 నుంచి 9 తరగతుల వరకు గల విద్యార్థుల్లో 39 శాతం అనుత్తీర్ణులయ్యారు. వారిలో 2,63445 మందికి గాను 94,998 మంది డీ2 గ్రేడులో నిలిచారు. వీరితో పాటు మరో 902 మంది డీ1 గేడ్రులో నిలిచారు. మొత్తం మీద వీరంతా అనుత్తీర్ణులైనట్లే. అప్పుడే అలా ఉంటే.. ఈ ఏడాది ఫలితాలు ఎలా ఉంటాయనేది విద్యాశాఖ ఆందోళన చెందుతుంది. గతేడాది పరీక్షల్లో చివరి శ్రేణుల్లో నిలిచిన విద్యార్థులకు సంబంధించి సవరణ బోధన జరగాల్సి ఉంది. కానీ.. అధిక పాఠశాలల్లో కేవలం కాగితాలకే పరిమితమైందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా 9, 10 తరగతుల పాఠ్యాంశాల బోధన వేగవంతం కావాల్సిన ఆవశ్యకత ఉన్నందున ఆయా ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి.

సర్దుబాటు చేసే అవకాశం

ఉన్నతాధికారులు సర్దుబాటు ప్రక్రియ ద్వారా పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదించాం. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగితే చర్యలు తప్పక తీసుకుంటాం. ఇప్పటికే సిలబస్‌లు దాదాపు సక్రమంగానే జరుగుతున్నాయి. అయినా ఇంకా ఎక్కడైనా సిలబస్‌లు జాప్యం ఉంటే పరీక్షల నాటికి పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించాం.

- ఎం.సురేష్‌బాబు, డీవైఈవో, కొయ్యలగూడెం డివిజన్.

జిల్లాలో గతేడాది నమోదైన విద్యార్థుల వివరాలు

తరగతి	బాలురు	బాలికలు	మొత్తం
1 నుంచి 8వ తరగతి	220385	204042	424427
9వ తరగతి	26839	26323	53162
10 వ తరగతి	25300	25126	50426
మొత్తం :	**272524**	**255491**	**528015**

జిల్లాలో గతేడాది ఎస్‌ఏ - I పరీక్షకు హాజరైన విద్యార్థులు

మాధ్యమం	మొత్తం విద్యార్థులు	హాజరైన విద్యార్థులు
తెలుగు మాధ్యమం	1,11,838	1,06,196
ఆంగ్ల మాధ్యమం	1,51,871	1,48,132
మొత్తం :	**2,63,709**	**2,54,328**

జిల్లాలో యాజమాన్యాల వారీగా పాఠశాలల వివరాలు

యాజమాన్యం	పాఠశాలలు ప్రాథమిక	ప్రాథమికోన్నత	ఉన్నత	మొత్తం
మండల / జిల్లా పరిషత్తు	2088	240	343	2671
పురపాలక	158	15	35	208
ప్రభుత్వ(గిరిజన)	84	-	01	58
ప్రభుత్వ	02	-	16	18
ఆశ్రమ / గురుకుల	29	01	37	67
ఎయిడెడ్	217	12	34	263
ప్రైవేట్ అన్‌ఎయిడెడ్	214	507	376	1097
కస్తూర్బా బాలికా విద్యాలయ	-	-	03	03
మొత్తం :	**2792**	**775**	**845**	**4385**

● ఇతర యాజమాన్యాలతో కలిపి మొత్తం 4457 పాఠశాలలు ఉండగా హేతుబద్ధీకరణ ఫలితంగా పాఠశాలల సంఖ్యలో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయి.

గతేడాది ఎస్‌ఏ I లో గ్రేడుల వారీగా ఉత్తీర్ణతశాతం వివరాలు

ఏ1	ఏ2	బీ1	బీ2	సీ1	సీ2	డీ1	డీ2
5.45	9.9	11.77	13.80	13.49	6.24	0.37	38.97

నత్త... ఇదేమైనా కొత్త

పట్టణాల్లో పడకేసిన అభివృద్ధి

నిధులేమో మురిగి పోతున్నాయ్





భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

మనం ఏ ప్రాంతంలోనైనా అభివృద్ధి పని చేస్తారంటే రెండో.. నాలుగో.. లేకపోతే ఆరునెలల్లో అయినా పూర్తి చేస్తారులే అనుకుంటాం. అదేంటో మన పట్టణాల్లో పనులు ప్రారంభించి కొన్ని మధ్యలోనే వదిలేస్తుంటారు. కొన్ని చోట్ల అయితే అసలు చేపట్టరు. అలాంటవన్నీ రద్దు చేసి కొత్తగా మళ్లీ ప్రతిపాదనలు తయారు చేయడం.. అవి కౌన్సిల్ ఆమోదం పొందే నాటికే పాలకవర్గాల కాలం ముగిసిపోవడం జరుగుతోంది. కొత్త పాలకవర్గాలకు గతంలో చేసిన, ఆపేసిన పనులేంటో తెలియడం లేదు. ఇంతలో అధికారులు బదిలీ అవుతున్నారు. అంతే.. అభివృద్ధి దారి తప్పుతోంది. ఇంతకీ నిధులు లేవా అంటే కేంద్రం ఆర్థిక సంఘాల నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. బీపీఎస్, ఎల్ఆర్ఎస్, పురపాలక నిధులు అందుబాటులోనే ఉంటున్నాయి.

★ ప్రభుత్వం వివిధ శాఖలకు కేటాయించిన నిధులు మురిగిపోకుండా ఉండాలంటే రాబోయే 50 రోజుల్లో పనులను వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు మార్చి 31వ తేదీ వరకు సెలవులు లేవు.

- ఈ ఏడాది మార్చిలో కలెక్టర్ కాటంనేని భాస్కర్ ఉన్నతాధికారుల సమీక్షలో చేసిన వ్యాఖ్యలవి.

★ కష్టపడి పనిచేసే వారిని నెత్తిన పెట్టుకుంటాం. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. తీరు మార్చుకోని వారిని బయటకు పంపుతా. **- విజయవాడలో మూడు నెలల క్రితం జరిగిన కమిషనర్ల సమావేశంలో పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ సంచాలకులు కె.కన్నబాబు.**

12వ ఆర్థిక సంఘం: 2005లో నిధులు ఇచ్చారు. 2010 నాటికి పనులు పూర్తి చేయాలి. ఇప్పటికీ పట్టణాల్లో పనులు ప్రారంభించలేదు. ఒక్క భీమవరం పట్టణంలోనే రూ.1.2 కోట్లు నిలిచిపోయాయి.

13వ ఆర్థిక సంఘం: 2011లో నిధులు ఇవ్వగా 2016 మార్చితో గడువు ముగిసింది. ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు సమయం పొడిగించారు. పనులు కాక సెప్టెంబరు వరకు గడువు ఇచ్చారు. అయినా అసంపూర్తిగానే ఉన్నాయి.

★ ఈ ఏడాది మార్చిలో పురపాలక సంఘాల్లో నిలిచిన పనులను సెప్టెంబరు నెలాఖరులోపు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు ఇచ్చింది. అయినా ఇలా ఉన్నాయి.

★ అన్ని పట్టణాల్లో నిలిచిన పనులు **- సుమారు 43**

★ ఎస్సీ, ఎస్టీ, జనరల్, బీపీఎస్, 12, 13, 14వ ఆర్థిక సంఘాల నిధులతో చేపట్టి నిలిచిన పనుల విలువ **- రూ.130 కోట్లు**

★ అసలు ప్రారంభించని పనుల విలువ **- సుమారు రూ.42 కోట్లు**

ఇలా.. మరెలా?

★ పని ప్రారంభించిన 3 నెలల్లో పూర్తి చేస్తే గుత్తేదారులు వెంటనే బిల్లు తీసుకునే అవకాశం ఉంటుంది. అయితే వర్షం కురిసిందంటే ఇసుక కొరత వేధిస్తుందని, వేసవిలో నీటి కొరత ఉందంటూ కాలానుగుణంగా సాకులు చూపుతూ పనులు చేయడం లేదు.

★ సకాలంలో పని పూర్తి చేయకపోతే గుత్తేదారులకు నోటీసుల జారీ చేయాలి. కానీ.. ఒకటో సారి, రెండోసారి అంటూ నోటీసులు ఇస్తూ ఏళ్లు గడిపేస్తున్నారు. చివరకు కొన్నేళ్ల తర్వాత ఆ పని రద్దు చేశాం. మళ్లీ ప్రతిపాదనలు, టెండరు, ఆమోదం అంటూ కాలం నెట్టుకొస్తున్నారు.

★ తెలంగాణ, ఇతర జిల్లాలకు చెందిన కంపెనీలు పనులు దక్కించుకుంటున్నాయి. ఒక్కో కంపెనీ రూ.కోట్లు విలువైన 13 నుంచి 16 పనులు చేజిక్కించుకుని కంటికి కనిపించకుండా తిరుగుతున్నారు.

చెరువులా మార్చేశారు

★ **పని:** ప్రకాశ్‌నగర్‌లో రూ.30 లక్షలతో రహదారి అభివృద్ధి

★ **ప్రతిపాదన :** రెండేళ్ల క్రితం

★ **పని ప్రారంభం :** 11 నెలల క్రితం

★ **ప్రస్తుతం:** వర్షాలకు రహదారి అంతా చెరువులా మారిపోయింది. స్థానికులు నడిచే మార్గం లేక నీటిలోనే కర్రలు, రాళ్లు ఏర్పాటు చేసుకుని దాటుతున్నారు.





నిర్మాణాలు కూలిపోతున్నాయ్

★ **పని:** 29వ వార్డులో డ్రెయిన్ నిర్మాణం

★ **కేటాయించిన నిధులు:** రూ.24 లక్షలు

★ **పని ప్రారంభం :** పది నెలల క్రితం

★ **ప్రస్తుతం:** డ్రెయిన్ నిర్మాణానికి గోతులు తవ్వారు. అదీ ఇళ్లు, గోడలు పక్కన చేసి అలాగే వదిలేశారు. ఎక్కడ ఇళ్లు, గోడలు కూలిపోతాయనే భయంతో వాటి యజమానులు ఖాళీ చేశారు.

తవ్వారు.. వదిలేశారు

★ **పని:** ఒకటో పట్టణ పరిధి రెస్ట్‌హౌస్ రోడ్డులో రూ.40 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం

★ **పని ప్రారంభం :** పది నెలల క్రితం

★ **ప్రస్తుతం:** పని నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారు. కారణం ఏమిటంటే తమకు తెలియదని సెలవిస్తున్నారు. ఈ కారణంగా స్థానికులు పడరాని పాట్లు పడుతున్నారు.



చర్యలు తప్పవు

ఇచ్చిన గడువులోపు పనులు చేయాల్సిందే. లేకుంటే పురపాలక చట్టాన్ని అనుసరించి చర్యలు తీసుకుంటాం. చేపట్టిన పని ఎందుకు చేయడం లేదో వివరాలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో సెప్టెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాల్సిందే.

- టి.సకలారెడ్డి, పురపాలక ఆర్డీ

పట్టణం	13వ ఆర్థిక సంఘం రూ.కోట్లు	14వ ఆర్థిక సంఘం రూ.కోట్లు
ఏలూరు	39.80	4.46
భీమవరం	29.34	3.38
తణుకు	18.70	2.16
పాలకొల్లు	11.36	-
తాడేపల్లి గూడెం	21.60	2.49
నిడదవోలు	8.57	0.39
నరసాపురం	1.50	-
జంగారెడ్డి గూడెం	11.59	-



మెరక పనులు అన్నారు

★ **పని:** ఒకటో పట్టణ పరిధిలోని శ్మశాన వాటిక మెరక

★ **నిధులు:** రూ.10 లక్షలు

★ **ప్రస్తుతం:** ఈ పనిని చేపట్టలేదు. దాంతో వర్షాకాలం కావడంతో చెరువులా మారుతుంది. ఈ కారణంగా కర్మకాండలు చేయడానికి అవస్థలు తప్పడం లేదు.

ఎప్పటికి పూర్తయ్యేనో..

★ **పని:** బంట్రోతుల వారి వీధి నుంచి ఓవర్ బ్రిడ్జి దిగువ వరకు డ్రెయిన్ నిర్మాణం.

★ **నిధులు:** రూ.17 లక్షలు

★ **ప్రస్తుతం:** సగం, సగం పనులతో నెలలు గడిపేస్తున్నారు. చిన్నారులు ఈ గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు అటువైపు చూడటం లేదు.



శింగవరంలో రూ.13.50 లక్షలు అపరాధ రుసుము వసూలు

శింగవరం (దెందులూరు), న్యూస్‌టుడే: పదహారో నంబరు జాతీయ రహదారిపై దెందులూరు మండలం శింగవరం కూడలిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు శనివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో రూ.3.39 లక్షలు అపరాధ రుసుముగా వసూలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని పెన్నాడ, సిద్ధాంతం, జీలుగుమిల్లిలో తనిఖీలు చేసి.. రూ.13.50 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసినట్లు చెప్పారు. శింగవరంలో జరిగిన తనిఖీల్లో ఎస్ఐ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో రూ.2,18,035 ఆదాయం

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి అటవీ శాఖ తనిఖీ కేంద్రం వద్ద శనివారం విజిలెన్స్ దాడులు నిర్వహించారు. విజిలెన్స్ సీఐ ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాహనాలకు సంబధించిన పత్రాలను తనిఖీచేసి అపరాధ రుసుము విధించారు. రవాణా శాఖ ద్వారా రూ.1,15,000, వ్యవసాయ శాఖ ద్వారా రూ.1,03,035 మొత్తం రూ.2,18,035 ఆదాయం వచ్చినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఆహార తనిఖీదారు కె.రమేష్, అటవీ సెక్షన్ అధికారి ధర్మారావు, అబ్కారీ సిబ్బంది బి.రవికుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి టీఎస్ నారాయణ, తనిఖీ కేంద్రం సిబ్బంది రాఘవులు, రాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు



బిషప్ జయరావును సత్కరిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

బిషప్ జయరావుకు సత్కారం

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: ఆర్‌సీఎం ఏలూరు మేత్రాసన బిషప్ పొలిమేర జయరావును సెయింట్ జోసఫ్ దంతవైద్య కళాశాలలో ఘనంగా శనివారం సత్కరించారు. ఈనెల 27న బిషప్ జన్మదినం. ఈ సందర్భంగా కళాశాలలో ముందస్తుగా ఆయన పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ నెల్లి జార్జి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేకు కోసి అందరికీ పంచారు. కళాశాల ప్రిన్సిపల్ స్లీవరాజు, అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



విద్యార్థులు నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎంఈవో సత్యనారాయణ

అర్థం చేసుకుని చదవాలి

దెందులూరు, న్యూస్‌టుడే: ప్రశ్నలు, సమాధానాలను బట్టీపట్టి చదవకుండా అర్థం చేసుకుని చదవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. దెందులూరులోని బాలికోన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఆయా సబ్జెక్టుల్లో వారి ప్రతిభను గుర్తించారు. అవగాహనతో అర్థం చేసుకుని చదవడం వల్ల ఎటువంటి ప్రశ్నలు వచ్చినా ధీమాగా సమాధానాలు రాయగలరన్నారు. మిగిలిన తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడం ద్వారా వెనుకబడిన విద్యార్థులను మిగిలిన వారితో కలిసేలా చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి దుర్మరణం



మృతుడు కొత్తపల్లి వెంకన్న

శ్రీరామవరం, రామారావు గూడెం(దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం రామారావుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న(35) శ్రీరామవరంలోని కొత్తకుంట చెరువులో ప్రమాదవశాత్తు పడి దుర్మరణం చెందాడు. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకన్న పశువులను తోలుకుని కొత్తకుంట చెరువువైపు వెళ్లాడు. పశువులు పొలానికి వెళ్తుండటంతో వాటిని నిలుపుదల చేయడానికి చెరువులో నుంచి వెళ్లే ప్రయత్నం చేశాడు. చెరువులో పెద్దగా నీరు లేనప్పటికీ గోతిలో పడడంతో మునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న దెందులూరు ఎస్‌ఐ ఎన్‌ఆర్ కిషోర్‌బాబు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

దైవ సన్నిధికి వెళ్లినా ప్రమాదం తప్పేది

వెంకన్న భార్య రెండు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. మృతుని తమ్ముడు, కుటుంబ సభ్యులు శనివారం ద్వారకాతిరుమల వెళ్లారు. ఉదయం వెళ్లేటప్పుడు వెంకన్నను కూడా రమ్మన్నారు. అయితే పొలంలో ఎరువులు వేయాలని కుటుంబ సభ్యులను వెళ్లిరండన్నారు. దైవ దర్శనానికి వెళ్లిన వారు ఇంటికి వస్తుండగానే వెంకన్న మృతి వార్త తెలియడంతో వారు నేరుగా మృతదేహం వద్దకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో ద్వారకాతిరుమల వెళ్లి ఉంటే ప్రమాదం తప్పేదంటూ కన్నీరుమున్నీరయ్యారు.

ఘనంగా షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం

మాదేపల్లి (ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: మాదేపల్లిలోని షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబాకు శనివారం విశేష పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మధుర పదార్థాలను నివేదించారు. పల్లకి సేవ నిర్వహించారు. హారతి సమర్పించారు. ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు.



పోతునూరులో వినాయకునికి పూజలు చేస్తున్న గ్రామస్థులు



దోసపాడులో..



కొవ్వలిలో...

వాడవాడలా గణనాథుని వేడుకలు

పోతునూరు, దోసపాడు, కొవ్వలి, దెందులూరు, సోమవరప్పాడు, వేగవరం, గోపన్నపాలెం(దెందులూరు), న్యూస్‌టుడే: వినాయక చవితి వేడుకలు మండలంలోని ఆయా గ్రామాల్లో వాడవాడలా శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పూజలు చేశారు. గురువారం రాత్రి ఆయా గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను నిలిపారు. రెండో రోజు శనివారం పూజలు కొనసాగాయి. ఆయా గ్రామాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పోతునూరులో వినాయకుని ఆలయంతోపాటు ఆరుచోట్ల వినాయకుని విగ్రహాలను నెలకొల్పారు. దోసపాడులో రెండు చోట్ల, కొవ్వలిలో ఆరుచోట్ల ఏర్పాటు చేశారు. ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారిలో ఉన్న సోమవరప్పాడు, వేగవరం, గోపన్నపాలెం, గాలాయగూడెం, నాగులదేవుపాడు, జోగన్నపాలెం గ్రామాల్లో పలుచోట్ల విగ్రహాలను నెలకొల్పారు. దెందులూరు, శ్రీరామవరం తదితర గ్రామాల్లో నెలకొల్పారు. ఆదివారం పలుగ్రామాల్లో నిమజ్జనం చేయడానికి చర్యలు చేపడుతున్నారు.

చాటపర్రు (ఏలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: వాడవాడలా వినాయక చవితి మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. సిద్ధిబుద్ధి గణపతికి భక్తులు విశేష పూజలు చేశారు. సామూహిక వ్రతాలు ఆచరించారు. గణపతి బొప్పా మోరియో అంటూ జేజేలు పలికారు. ఉండ్రాళ్లు, వడపప్పు, చలివిడిని ప్రసాదంగా పంచి పెట్టారు. భజనలు చేశారు. చాటపర్రు పంచాయతీ కార్యాలయం కూడలిలోని గణనాథుడు నందీశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చారు. కాపులపేట గట్టుపై ఉన్న వరసిద్ధి వినాయక ఆలయ 22వ వార్షికోత్సవంలో భాగంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శెట్టిబలిజపేటలో, చలివేంద్రంగట్టుమీద కనకదుర్గమ్మ ఆలయం వద్ద, మాదేపల్లిలోని కందమూల గణపతి ఆలయంలో, వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో, శెట్టిబలిజపేటలో, జాలిపూడిలోని విఘ్నేశ్వరస్వామి ఆలయంలో, వెలమపేటలో, పైడిచింతపాడులో చవితి ఉత్సవాలు కనులపండువగా నిర్వహించారు.

పెదపాడు, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏపూరులోని భారతీ విద్యాభవన్‌లో ఏర్పాటుచేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.



వేగవరంలో భజన చేస్తున్న మహిళలు



సోమవరప్పాడులో...



ఏపూరు: భారతీ విద్యాభవన్‌లో..



సత్యవోలులో చేపల చెరువులను పరిశీలిస్తున్న అంజలి

ఆక్వా సాగుతో లాభాలు

పెదపాడు, న్యూస్‌టుడే: ఆక్వా సాగుతో రైతులకు లాభాలు వస్తాయని మత్స్యశాఖ సంయుక్త సంచాలకురాలు డాక్టర్ ఎస్.అంజలి అన్నారు. పెదపాడు మండలంలోని పలు గ్రామాల్లో చేపల చెరువులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేంద్రియ సాగుతో లాభాలు పండించవచ్చన్నారు. మత్స్యశాఖ అందించే సూచనలు, సలహాలు కచ్చితంగా పాటించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు వి.పెద్దిబాబు, ఏలూరు సహాయ తనిఖీదారు గణేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందు ప్రభావానికి గురై యువకుడి మృతి

పెదవేగి, న్యూస్‌టుడే: పురుగుమందు ప్రభావానికి గురై పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామానికి చెందిన లింగాల సతీష్(28) అనే యువకుడు మృతి చెందినట్లు పెదవేగి పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 24న పొలంలో పురుగుల మందు పిచికారీ చేసి ఇంటికి వస్తూ మార్గమధ్యంలో సతీష్ పడిపోయాడు. అతన్ని బంధువులు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

రైతులకు జింకు పంపిణీ

వేంపాడు, కొక్కిరపాడు (పెదపాడు),న్యూస్‌టుడే: చంద్రన్న రైతు క్షేత్రం పథకంలో భాగంగా కొక్కిరపాడులో రైతులకు జింకు శనివారం పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి జి.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారితో సమావేశం నిర్వహించి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు పేర్కొన్నారు. హెక్టారుకు 44 కేజీల జింకును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బ్లాక్‌టిక్కెట్ల విక్రేతల అరెస్టు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బ్లాక్ టిక్కెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల స్థానిక ఫిల్‌హౌస్‌పేటకు చెందిన ఆకుల దాసు, పొలిమేర రమేష్ ఈనెల 25న సత్యనారాయణ థియేటరు వద్ద బ్లాక్ టిక్కట్లు అమ్ముతుండగా ఎస్సై రామారావు అరెస్టు చేశారు. వారి వద్ద 16 సినిమా టిక్కెట్లు, రూ. 1800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సినిమాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**ఫిదా**
విజయలక్ష్మి విమ్యాక్స్2	**వివేకం**
అంబిక లిటిల్	**లై**
అంబిక డీలక్స్	**నేనే రాజు నేనే మంత్రి**
అంబికామినీ	**వివేకం**
సత్యనారాయణ మినీ	**ఆనందో బ్రహ్మ**
సత్యనారాయణ	**అర్జున్‌రెడ్డి**
సాయిబాలాజీ	**జయ జానకి నాయక**
బాలాజీ	**అర్జునరెడ్డి**
క్రాంతి	**వీఐపి-2**

దెందులూరు



హోటల్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ప్రభాకర్, స్టాలిన్

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

పెదపాడు, న్యూస్‌టుడే: యువత ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. పెదపాడులో గ్రాండ్ కాకతీయ రెస్టారెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు వారితో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రెస్టారెంట్ అధినేత నర్రా సుబ్రహ్మణ్యం, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు గారపాటి స్టాలిన్, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న న్యాయసేవ సహాయకులు

మూడు కేసుల నమోదు

సోమవరప్పాడు, చల్లపల్లి (దెందులూరు), న్యూస్‌టుడే: దెందులూరు మండలం సోమవరప్పాడు శివారు చల్లపల్లిలోని గ్రామ న్యాయ సంరక్షణ సహాకేంద్రంలో శనివారం మూడు కేసులు నమోదయ్యాయి. న్యాయసేవ సహాయకులు చల్లపల్లి వెంకటేశ్వరరావు, గిరిజాదేవిలు ఆయా గ్రామాలు నుంచి వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. భార్య భర్త కేసులో కౌన్సెలింగ్ ఇచ్చారు. సమస్యలు ఇలా ఉన్నాయి.

- ఏలూరు తూర్పువీధికి చెందిన పెండ్యాల అనూష భార్యభర్తల వివాదం పరిష్కరించమని కోరారు.
- దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామానికి చెందిన కె. సురేష్ భార్యభర్తల వివాదం పరిష్కరించమని కోరారు.
- సోమవరప్పాడు గ్రామానికి చెందిన ఎన్.శివయ్య జబ్బుతో ఉన్న గేదెను కొనుగోలు చేసి మోసపోయానని తెలిపారు. చూడి గేదెను కొనుగోలు చేసి ఇంటికి తీసుకువచ్చిన 24 గంటల్లో గేదె, పుట్టిన దూడ చనిపోయాయని న్యాయం చేయాలని కోరారు.
- ఖమ్మం జిల్లా దమ్మపేటకు చెందిన బెల్లంకొండ నాగేంద్ర, అతని భార్యను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. రెండు నెలల్లో తాగుడు మానేసి ప్రవర్తన మార్చుకోవాలని అప్పటివరకు భార్య, పిల్లలకు నెలకు రూ. 5 వేలు చొప్పున పోషణకు ఇచ్చేలా ఒప్పందం చేసి పంపారు.

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడుకు చెందిన అత్త, అల్లుళ్ల పరస్పర ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు పెదపాడు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు. ఆయన కథనం మేరకు మల్లవల్లి ప్రకాష్‌ను అతని భార్య లలిత, అత్త లక్ష్మి గత కొంత కాలంగా వేధిస్తున్నారు. ఈనెల 25న వారు ప్రకాష్‌పై దాడి చేసి గాయపరిచారు. దీంతో అతను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశారు. అలాగే తన అల్లుడు ప్రకాష్ తన కుమార్తె లలితను అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రకాష్‌పై కూడా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు.



అప్పనవీడు: రంగారావును సన్మానిస్తున్న దృశ్యం

లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ప్రమాణం

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ అధ్యక్షునిగా తాడి రంగారావు శుక్రవారం ప్రమాణం చేశారు. స్థానిక విజయవాడ రోడ్డులోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లయన్స్ గవర్నర్ ఎ.కోటిరెడ్డి, విశిష్ట అతిథి, జిల్లా జీఎస్‌టి కోఆర్డినేటర్ పుట్టగుంట సతీష్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాడి రంగారావును ఘనంగా సన్మానించారు.

దుప్పట్ల పంపిణీ

ఏపూరు (పెదపాడు), న్యూస్‌టుడే: ఏపూరులోని ఆదిత్య బధిర విద్యాలయ విద్యార్థులకు గుడివాడ ఎస్ఆర్ఆర్, సీవీఆర్ కళాశాల అధ్యాపకుడు గూడపాటి జయరామచంద్రరావు, వాణిబాల దంపతుల కుమార్తె సుధామయి జన్మదినం సందర్భంగా శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఏవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రహదారిపై రంధ్రం: పొంచి ఉన్న ప్రమాదం



రహదారి మధ్యలో కల్వర్టుపై పడిన రంధ్రం

పోతునూరు (దెందులూరు), న్యూస్‌టుడే: ఏలూరు-గుండుగొలను- కొవ్వూరు (ఈజీకే) రహదారిలో కల్వర్టుపై ఏర్పడిన రంధ్రం ప్రమాదకరంగా మారింది. పోతునూరు-గుండుగొలను గ్రామాల మధ్య లంక గ్రామాలకు సాగు, తాగునీరు వెళ్లే కాలువకు కల్వర్టు ఏర్పాటు చేశారు. దీనిపై సుమారు మీటరు వెడల్పున, మీటరు లోతున రంధ్రం పడింది. ఈ మార్గంలో నిత్యం పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాల్లోని చేపల చెరువులకు మేతలు లారీలు వెళుతుంటాయి. అదేవిధంగా భీమడోలు మండలంలోని లంక గ్రామాలకు కూడా లారీలు మేతలతో వెళుతుంటాయి. వీటితో పాటు ఆయా గ్రామాలకు చెందిన వారు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం రంధ్రం పడడంతో ప్రమాదకరంగా ఉంది. ఇందులో పెద్ద వాహనాలు పడితే రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. చిన్న వాహనాలు పడితే ప్రాణాపాయం తప్పదు. దీనికి తోడు కాలువ పక్కనే ఉండడంతో అక్కడి వరకు వచ్చిన వాహనాలు అదుపుతప్పితే నేరుగా కాలువలో పడే ప్రమాదం పొంచి ఉంది. రంధ్రానికి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

'ఉపాధి' అక్రమాలపై సభ్యుల గళం

మండల పరిషత్తు సమావేశంలో ప్రశ్నల వర్షం

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: ఏలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మోరు హైమావతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు ఉపాధి హామీ పనుల్లో అక్రమాలతో పాటు పలు సమస్యలపై గళమెత్తారు. ఎన్నికై మూడున్నరేళ్లు కావస్తున్నా దీర్ఘకాలంగా సమస్యలు పరిష్కారం కావటంలేదని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు తామేమి సమాధానం చెప్పాలని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ఇటీవల జరిగిన మండలస్థాయి ప్రజావేదికలో గుర్తించిన అవతవకల వివరాలను చదివి వినిపించాలని ఎంపీటీసీ సభ్యుడు పైడి వెంకట్రావు కోరారు. వెంకటాపురం పంచాయతీ పరిధిలో ఎంతెంత నిధులతో ఎక్కడెక్కడ ఉపాధిహామీ పనులు నిర్వహించింది తెలపాలని మరో సభ్యుడు ఎంపీటీసీ సభ్యులు మాకాల రమేష్, దావూద్‌లు కోరారు. చాలా చోట్ల పనులు తూతూ మంత్రంగా చేసి లక్షలాది రూపాయలు చెల్లించినట్లు చూపిస్తున్నారని, వాస్తవానికి ఆ స్థాయిలో పనులు జరగలేదని ఆరోపించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ఉపాధిహామీ పథకం నిధులు జమ కావటంలేదని శనివారపుపేట, తంగెళ్లమూడి, వెంకటాపురం పంచాయతీల పరిధిలో ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కూలీలకు సంబంధించి వేతన బిల్లులు కూడా చాలా కాలం నుంచి అందడంలేదని సభ్యులు తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల బిల్లులు చెల్లింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఏపీవో మల్లేశ్వరరావు తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు మట్టా రాజేశ్వరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు లంకపల్లి మాణిక్యాలరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుణాల అందజేత

పెదవేగి, న్యూస్‌టుడే: పెదవేగి సహకార సంఘం ద్వారా బీసీలు, కాపులకు స్వయం ఉపాధి సోపానం రుణాలు పంపిణీ చేశారు. సహకార సంఘం అధ్యక్షుడు ఉండవల్లి వెంకట్రావు, సర్పంచి మాతంగి కోటేశ్వరరావులు వీటిని అందజేశారు. బీసీలు 33 మంది, కాపులు 34 మందికి కలిపి మొత్తం రూ.34 లక్షలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వివాహిత అదృశ్యంపై వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోయిదిబ్బ ప్రాంతానికి చెందిన వివాహిత ఈనెల 20 నుంచి కనిపించకుండా పోవటంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేయటంతో 25న కేసు నమోదు చేశారు.

జీతం బకాయిలను తక్షణం చెల్లించాలి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: చాగల్లు చక్కెర కర్మాగారం కార్మికులకు 10 నెలల జీతం బకాయిలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఈనెల 29, 30 తేదీల్లో చాగల్లు కార్మికుల ఆందోళనకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. ఏలూరు సీఐటీయూ కార్యాలయంలో కె.రాజారామ్మోహన్‌రాయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ శనివారం పత్రికలకు విడుదల చేశారు. 10 నెలలుగా జీతాలులేక కార్మికులు పస్తులతో కాలం గడుపుతున్నారన్నారు. చాగల్లు కార్మికులకు మద్దతుగా ఈనెల 29, 30 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో ఆర్.సత్యనారాయణరాజు, చింతకాయల బాబూరావు, కర్రి శ్యామలారాణి, సుభాషిణి, బీజేఎన్ కుమారి, పోశమ్మ, బి.సోమయ్య, కె.గోపాలన్‌లు పాల్గొన్నారు.

సేవలో థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలి



థెరిసా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అనిల్‌కుమార్

దెందులూరు, న్యూస్‌టుడే: ఇతరులకు సేవలు చేయడంలో మదర్ థెరిసాను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సీనియర్ సిటిజన్ సుగ్గిశెట్టి సత్యనారాయణ అన్నారు. దెందులూరులోని విజయనగేష్ ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కాలి అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం థెరిసా అన్నారు. రోగులకు, అనాథలకు, ఎయిడ్స్ బాధితులకు ఆమె అందించిన సేవలను గుర్తించి నోబెల్, భారతరత్నలను అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. శాంతిదేవతగా పేరుగాంచిన థెరిసా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

పార్ట్‌నర్స్ కావలెను. Rjy, Kkdలో మార్బుల్స్, గ్రానైట్స్, శానిటరీ మరియు మాడ్యులర్ కిచెన్స్ వ్యాపారం నందు 10 లక్షలు ఆపైన పెట్టుబడి పెట్టగల వ్యాపార భాగస్వాములు కావలెను. ✆ 93932 99666, రాజమండ్రి.

షేర్ మార్కెట్: నాలెడ్జ్: షేర్స్, ఫ్యూచర్స్ ఆప్షన్స్, కరెన్సీ, కమొడిటీస్ 10 రోజులలో ట్రైనింగ్ ఇవ్వబడును. Fundamental & Technical Analysis Material ఇవ్వబడును. ఫీజు: 1500/- Opportunity for New Franchisees. సం॥ శ్రీమన్నారాయణ కన్సల్టెన్సీ. ✆ 9440190971.

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారైన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైనా బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

BUILDING & CONSTRUCTION

మీ ఇంటిని మరియు ఏ ఇతర కట్టడాలైనా పూర్తి క్వాలిటీతో కట్టించబడును. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వబడును. ✆ 77805 69091, 97034 19192.

EDUCATION

D.Ed సీట్లు కలవు. Last Chance D.Ed పాత బ్యాచ్ మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. అతి తక్కువ (కన్సెలింగ్ ఫీజు), వివరాలకు: M.V.R. మాంటిస్సోరి D.Ed కాలేజ్, అత్తిలి. కాంటాక్ట్ నెంబర్స్: 94410 92044, 99086 60445.

HEALTH CARE

SKIN

గోదావరి స్కిన్ హాస్పటల్ డా॥ కృష్ణబాబు MD చర్మ, సెక్స్, ఎయిడ్స్ క్రానిక్ పుండ్లు (అల్సర్స్) వ్యాధి నిపుణులు. నేషనల్ గోల్డ్ మెడలిస్ట్. R.R.పేట,ఏలూరు. ✆ 93983 11026.

HOME NEEDS

PEST CONTROL

చెదలు నివారణకు ★ శ్రీ శివసాయి పెస్ట్ కంట్రోల్ ★ చెదలకు 5సం॥లు బల్లులు, బొద్దింకలు, ఎలుకలు 6నెలలు ★ వాసనలేని, మరకలు పడని కెమికల్స్ ✆ 95050 21757, 97046 07057

సాయిబాలాజీ పెస్ట్‌కంట్రోల్ 20 సం॥ అనుభవంతో 6 సం॥ గ్యా॥ వాసనలేని, మరకలు పడని ISI కెమికల్స్. ★ అతితక్కువ ఖర్చుతో. ✆ 98668 92968, 89853 51383.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
80085 97609
80080 12494

REAL ESTATE

LAND FOR SALE

పెదపాడు మం॥ వడ్డిగూడెంలో 5 ఎకరములు 62 సెంట్లు చేపల చెరువు అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 95535 18607.

32 ఎ॥ కిన్నీ ఆరెంజ్ తోట డ్రిప్ ఫాం షెడ్ (50) ఫాం హౌస్, వర్కర్ క్వార్టర్స్, 2 బావులు, కాలువ షెడ్డింగ్, కరెంట్, రోడ్డు కలవు. NH 44 నుండి 12 KM, జోగులాంబ గద్వాల జిల్లా నుండి 7 KM, Cell 9949789172, 9885904363.

PLOT FOR SALE

ఏలూరు, బావిశెట్టివారిపేట, 2వ లైన్, పెద్దరోడ్డుకు దగ్గర E/W & N/S ఫేస్ రోడ్లుగల 1180 గ॥ (ఓల్డ్‌బైక్ మిల్ స్థలం) మొత్తంగా లేదా విడివిడిగా అమ్మబడును. ✆ 92900 97923, 92900 82542.

ఏలూరులో బోయస్ కాన్వెంట్ వెనుక ఆదర్శనగర్‌లో 4వ లైన్ నందు ప॥పే॥ 104 గజా॥ స్థలం అమ్మబడును. కొలతలు పొడవు 38.4, వెడల్పు 24.4. ✆ 99855 43903.

హాట్ ప్రాపర్టీ ఏలేటిపాడు, ఇరగవరం మండలం, ప్యాలెస్ ఫ్యాక్టరీ దగ్గర్లో మెయిన్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న 90 సెంట్ల ల్యాండు అమ్మబడును. సెంటు 1లక్ష 40 వేలు. Negotiable. ✆ 8686662789

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజ్ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

SECONDS SALE

బుజ్జి ప్రెస్ (ప్రింటింగ్ తమకు 2 కంప్యూటర్స్, పర్సేవర్, A/c ఫ్లెక్స్‌మిషన్ మెటీరియల్‌తో సహా సరసమైన ధరకు అమ్మబడును. కాంటాక్ట్ సెల్: 76808 86779.

JOBS

Wanted Pharmacist (D Pharma or B Pharma) Lab Technician (MLT or D MLT) and ANM Nurses. 2 Y. Exp.. for SVSC Trust Hospital, Alampuram. ✆ 96036 45678.

IMMEDIATE REQUIREMENT Wanted Marketing Executives in West Godavari Dist. areas. Salary: 10 to 15k. Month + Incentives Intrested People Cont: 98669 39299, 96420 21100.

ఏలూరు పెట్రోల్‌బంకు నందు పనిచేయుటకు పంప్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. సం॥ 89197 52437, 96664 42185.

ఏలూరు, తణుకులో గల ప్రముఖ కొరియర్ సంస్థలో పనిచేయుటకు "కొరియర్ బాయ్స్" కావలెను. మరియు తణుకులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ★ ఏలూరు: ✆ 80080 05434, 95152 01736, ★ తణుకు: ✆ 81253 52999, 80080 05434.

AGRIBUSINESS

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

పువ్వులు, పండ్లు, ఇండోర్ & అవుట్‌డోర్ రావి మొక్కలు హోల్‌సేల్ & రిటైల్‌గా అమ్మబడును. వెంకటేశ్వర నర్సరీ, కొయ్యలగూడెం రోడ్, గోపాలపురం. Cell: 83677 87799/ 83677 87798/ 97.

SEEDS

సూపర్ నేపియర్ పశుగ్రాసము విత్తనం కర్ర అధిక పాల దిగుబడి, అధిక పశుగ్రాస ఉత్పత్తి ఇవ్వగలది అమ్మకమునకు కలదు. సం॥ ✆ 94403 43171.

AUTOMOTIVE

2016 Mahindra 475 DI, 2016 Eicher 380, 2015 Mahindra 475 DI Tractors for Sale. Jayalakxmi Auto Consultency. Narayana Puram. ✆ 95051 82958.

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్సేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

బస్సులకు, లారీలకు, ఆటో స్పీడ్ గవర్నర్స్ అమ్మబడును. ✆ 81060 39187.

VEHICLES FOR SALE

రవితేజ కార్స్, 12 వెర్నా, 11 i20, 12 హోండా సిటీ, 10 i10, 07 ఇన్నోవా, 07 శాంత్రో కార్లు అమ్మకం. T.V.S. ఫైనాన్స్ సౌకర్యం. రాజమండ్రి, ✆ 99126 36701.

2008 మోడల్ ALTO Pearl Silver పవర్ స్టీరింగ్, AC, 17,000/- km, తిరిగి మంచి రన్నింగ్ కండీషన్ అమ్మబడును. సం॥ Dr. Rao. ✆ 91777 31719.

ప॥గో॥జిల్లా ఉంగుటూరు మం॥లంలో కైకరం గ్రామంలో మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న 2009 HT మోడల్ Tata Ace లీజుకు కాని అమ్మకానికి కాని కలదు. Cont: 95818 29708.

AUTO FINANCE

HDFC Bank Car Loans Up to 100% on New & Used. Takeover from other Banks with Extra Cash Loan upto 7.5 Lacs. ✆ 9246614192.

BUSINESS SERVICES

సోనామసూరి బియ్యం (Long Grain) పారాబాయిల్డ్ -5% నూకలు - నెలకు 600 టన్నులు 6 నెలలోగా సప్లై చేయగలవారు సంప్రదించండి. E-mail: panarolls@gmail.com

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyur, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

MORE MILK
స్టాకిస్ట్ & డీలర్లు కావలెను
ప్రతిరోజు మీ ఆవు లేదా బర్రె 1/2 లీ. నుండి 1 లీ. అధికంగా పాలు మరియు 20% వరకు అధికంగా ఫ్యాట్ ఇవ్వడానికి మరియు పశువు సంపూర్ణ ఆరోగ్యానికి 100% వనమూలికలతో తయారు చేయబడిన మోర్ మిల్క్ వాడండి
ఇది భారత ప్రభుత్వ సంస్థ NIPHM, HYD వారితో పరీక్షించబడినది.
99894 25553

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

Wanted Investor for a Plastic Recycling & Product Design Company. Genuine People Contact: 91829 69576.

పాతవి కొనబడును, హైడ్రాలిక్ మెషిన్, జంక్షన్ బాక్స్‌లు తయారుచేయు మెషిన్, బఫ్ ప్లేట్ మెషిన్ అన్నిరకాల మెషిన్ కొనుటకు/ అమ్ముటకు సం॥ ✆ 99856 78587.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

శ్రీ అన్నయ్ క్యాండిల్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసి, రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అన్ని మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975

MLM లీడర్స్‌కు శుభవార్త, కేవలం రూ. 1200/-తో అద్భుత వ్యాపార అవకాశం. ప్రతిరోజు అపరిమితంగా సంపాదించుకొనే అవకాశం. సం॥ ✆ 91105 80059.

తారాజువ్వాలు తయారు చేసేవారికి ప్యాకింగ్ జువ్వలు సప్లయి చేయబడును. హోల్‌సేల్ రేట్లకే అమ్మబడును. స్టాక్ రెడీగా ఉన్నది కావాల్సిన వారు సంప్రదించండి. ✆ 81219 96061.

శ్రీ లక్ష్మీగణపతి కుటీరపరిశ్రమ. మావద్ద ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు హైడ్రాలిక్ & హ్యాండ్ మౌల్డింగ్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. Rjy, ✆ 99487 76472.(సా వైజర్స్)

Wellness బిజినెస్ నందు బిజినెస్ ఓనర్స్‌గా ఎదగాలనుకుంటున్నారా, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, RMP డాక్టర్స్ నెట్ వర్క్ లీడర్స్ M/F సం॥ 94931 42434.

SMALLSCALE INDUSTRIESకు కావలసిన మెషిన్లు, సబ్సిడీ సమాచారం, Project Reports లభించును. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 94904 71441.

Wanted Branded Stores For top e-Commerce Company, Low investment and best Margins. More Details 9704432222

WEBSITES

WEBSITE @ 449/- only unlimited Space Static & Dynamic Websites Online Payment, Bulk SMS www.webdaada.in ✆ 7989084592.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

40 సంవత్సరాల ఉన్నత నాణ్యత నంద్యాల నంది పైపులు
NANDI GROUP OF COMPANIES
★ నంది మరియు జల P.V.C. పైపులు & ఫిట్టింగ్స్
★ బోర్ వెల్, బ్లూ కేసింగ్ పైపులు 4 1/2 అంగుళాల నుండి 10 అంగుళాలు
★ నూరు పైపులు మించి కొన్నవారికి డెలివరి ఉచితం
భారత్ ఇంజనీరింగ్ కంపెని, ఏలూరు Ph: 222169 సెల్: 93933 33169
బ్రాంచ్: చింతలపూడి, ✆ 223369 సెల్: 94407 23456

WATER PROOFING

100% వాటర్‌ప్రూఫింగ్ త్రిపుర Leak Lock works L&T, GMR టెక్నీషియన్స్‌చే బాత్‌రూమ్ లీక్స్, స్లాబ్స్, వాటర్‌ట్యాంక్ లీక్స్ చెమ్మలు రాకుండా అన్నిరకాల లీకేజీలు చేయబడును. ✆ 90001 00578.

మిలియన్ వేస్ వాటర్ ప్రూఫింగ్: స్లాబులు, వాటర్ ట్యాంక్స్, వాల్‌క్రాక్స్, బాత్‌రూమ్‌లు పగలగొట్టకుండా L&T టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో చెమ్మ నివారణకై. ✆ 88852 95989.

EDUCATION

JOB TRAINING

నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత కంప్యూటర్ కోర్సులో (Hardware / Animation)లో శిక్షణ ఇచ్చి, వసతి & ఉపాధి కల్పించును. ✆ 7337333631, 9177102555.

HOME NEEDS

MOSQUTTO SCREENS

దోమలు రాకుండా అల్యూమినియం ఫ్రేమ్‌తో S.S.మెష్‌తో డోర్స్ & విండోస్, వాల్ పేపర్స్ అన్నిరకాల బ్లైండ్స్ చేయబడును. Cell: 98668 33457, Rjy.

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★ 25 సం. అనుభవం, 5 సం. గ్యారంటీ ★ వాసనలేని ★ మరకలుపడని బేయర్ కెమికల్స్‌తో చెదలు ★ బొద్దింకలు నివారణ. ✆ 94940 02285/ 99516 07504.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిపడే వారి DTP ప్రింట్, 19 అద్భుతఫలంతాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

శ్రీలలితారామ జ్యోతిషాలయం. జాతక చక్రములు వేయబడును. పూర్తి జాతకములు చెప్పబడును. ఏలూరు సంప్రదించగలరు. ఫోన్ నెం: 86883 19502.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95051 41177, 99126 01177.

కనకదుర్గ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96402 82233, 97054 72233.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 95420 85588, 95423 05588.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

శ్రీవాస ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్ని రకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

శ్రీ సాత్ ఇండియా గ్రూప్ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీస్. చిన్న దశలో ఉన్న పేషెంట్లను మా హోమ్‌లో జాయినింగ్ లేదా అటెండర్లను మీ ఇంటికి పంపబడును. రాజమండ్రి. ✆ 7730 888 377.

సత్యం ఓల్డేజ్‌హోమ్, సత్రంపాడు, ఏలూరు. వృద్ధులు, పక్షవాతం, మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో. ✆ 84659 22333, 72889 54321.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులిగొంగ ఆనుకొని డూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్ గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

Vizagలో ఇళ్ళు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా/ అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా, కన్స్ట్రక్షన్ & ఇంటీరియల్ వర్క్స్ కొరకు సం॥ @ Sunil ✆ 9676756777.

హయత్‌నగర్ మం॥లో &వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్ఎస్టేట్స్, కుంట్లూరు నాగోల్‌రోడ్, హయత్‌నగర్. తంగిరాల చంటి.✆ 9393568043, 9951879117.

FLAT FOR SALE

భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గరలో 2 B/R ఫ్లాట్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 99999 44555.

తణుకు హౌసింగ్‌బోర్డ్ కాలనీలో శ్రీ సత్యసాయి టవర్స్‌లో అన్ని వసతులతో కూడిన పడమర ఫేసింగ్ డబుల్ బెడ్రూం ఫ్లాట్ అమ్మకము కలదు. సం॥ 96400 30164.

ఏలూరు సత్రంపాడు ITI కాలేజ్ దగ్గర అన్నివసతులతో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో కలవు. ✆ 78937 91239.

తణుకు- N.S.C. బోస్ రోడ్‌లో G.K. టవర్స్ నందు ఫుల్ ఫర్నిచర్స్‌తో 2 BHK వెస్ట్ ఫేసింగ్ గల ఫ్లాట్ అమ్మబడును. సం॥ 86868 69036, 88863 57898.

మంగళగిరి - తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

ఏలూరు కట్టా సుబ్బారావు తోట మెహెర్‌బాబా గుడి రోడ్డులో పాలడుగు రెసిడెన్సీ నందు తూర్పు, ఉత్తరం కార్నర్ 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 98481 37157, 91777 47788.

తణుకు లిఖిత్‌సాయిరామ్ రెసిడెన్సీ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఫ్లాట్స్ (1050,900,1200) గల ఫ్లాట్స్ అమ్మకం. ✆ 91601 52999.

ఏలూరు R.R. పేట P.V.R. రెసిడెన్సీ నందు 1st ఫ్లోర్‌లో తూర్పు ఫేసింగ్ 3 BHK ఫ్లాట్ అన్నివసతులతో అమ్మబడును. సం॥ 77300 51777.

రాజమండ్రి, RTO ఆఫీస్ దగ్గర SB మోటార్స్ వెనుక గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 3BHK E/F లగ్జరీ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 92467 83399.

ఏలూరు- శాంతినగర్ 7వ రోడ్డు శ్రీసాయిదుర్గా అపార్ట్‌మెంటు 1st ఫ్లోర్ 1B 1750 చ॥అ॥ వెస్ట్ ఫేసింగ్ 3 బెడ్రూం ఫ్లాట్లు అమ్మబడును. నో బ్రోకర్స్. సెల్: 95428 72925.

ఏలూరు- మినీ బైపాస్ K.K. రాజు గ్రీన్ సిటీలో లక్ష్మీదుర్గ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం: 405, 4th ఫ్లోర్ పడమర ఫేసింగ్ (1150 s.f.t.) అమ్మకమునకు కలదు. ✆ 98859 04081.

1 లక్షకే తూ॥పే 2BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో. మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఎవరికైనా!!! ✆ 93937 22222, 93942 36699.

భీమవరం నర్సయ్య అగ్రహారం అలకనంద హైట్స్ నందు గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ అమ్మబడును. సం॥ 94909 10629.

26 లక్షలకే కొత్త ఫ్లాట్. ఏలూరు వత్సవాయిలో 5th ఫ్లోర్ తూర్పుఫేస్ 1035 sft ది కార్పొరేషన్‌లో అమ్మకమునకు కలదు. సెల్: 94409 43939.

తణుకు- సజ్జాపురం 360 చ॥గ॥ స్థలంలో 3 ఫ్లోర్‌లతో, 6 వేల చ॥అ॥ ప్లింత్ ఏరియా గల 3 కార్ పార్కింగ్ ఏరియా ఇండిపెండెంట్ బిల్డింగ్ అమ్మకం. పా॥పే॥ 99664 97667.

FLAT FOR SALE
ఏలూరు అశోక్‌నగర్ దగ్గర చింతలపూడి హైవేటచ్‌కొని 2BHK, 3BHK, E/F డీలక్స్‌ఫ్లాట్స్ (POP, Cupboard, టేకువుడ్ గుమ్మాలు, UPVC విండోస్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్)తో అమ్మకమునకు కలవు. 90% బ్యాంక్‌లోన్ కలదు.
95050 11111
94929 70884

HOUSE FOR SALE

ఏలూరు- శనివారపు పేట హైస్కూల్ దగ్గర 2 BHK ఇండిపెండెంట్ హౌస్ మీకు నచ్చిన విధంగా నిర్మించి అమ్మబడును. ★ 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి అమ్మకం. ✆ 98496 89196. సం॥ 91334 70931.

26 లక్షల నుండి 45 లక్షల వరకు గల 2 బెడ్‌రూమ్స్ ఇండిపెండెంట్ బిల్డింగ్స్, ఏలూరులో అమ్మకానికి కలవు. సంప్రదించండి. ✆ 9347532044, 9908610539

తణుకు- ఉండ్రాజవరం బైపాస్ జంక్షన్ దగ్గర 4వ వార్డు టీకే వారి వీధిలో 230 చ॥గ॥లో వున్న తూ॥పే॥ 2BHK బిల్డింగ్-2 అమ్మకం. కాంటాక్ట్ సెల్: 94929 71987.

భీమవరం జేపీనేపేటలో అన్ని సౌకర్యాలతో 180 1/2 చ॥గ॥లో ఉత్తరం & దక్షిణం ద్వారాలు గల రెండు అంతస్తుల బిల్డింగ్ (రెండు కార్లు పార్కింగ్) అమ్మబడును. ✆ 94410 69933, 94415 54249

ఏలూరు రైల్వేస్టేషన్ దగ్గర బావిశెట్టి వారి పేటలో రోడ్డుప్రక్కన తూర్పు ఫేసింగ్ గల 3 ఫ్లోర్స్ న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సం॥ 80747 93030.

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

గొల్లలకోడేరు SS ఎస్టేట్స్ నందు ఫ్లాట్స్ 46-47 అమ్మకం. పా॥పే॥ 7 సెంట్లు 5 అడుగులు, బొంద ఇసుక పూడికతో, వాటర్, కరెంటు సౌకర్యం, ✆ 91777 31719.

అమరావతికి 2Kmల దగ్గరలో గుంటూరు రోడ్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ 12 ఎకరాల పొలం అమ్మబడును. సంప్రదించవారు. ✆ :93900 97114.

పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం, మోర్తకి మధ్యలో కాయర్‌బోర్డ్ ప్రక్కన, మెయిన్‌రోడ్డుకి చేర్చి 2 ఎకరాల E/F ల్యాండ్ అమ్మకమునకు కలదు. (No Brokers). ✆ 77806 74716.

గోపాలపురం మం॥ జగన్నాధపురం గ్రామానికి హైవేకి దగ్గరలో 6 య॥ 3 ఆం॥ బోరు మరియు తాడిపూడి కాలువ నీటి సదుపాయంతో పంట భూమి కలదు. 96667 22333.

ఏలూరుకు 5K.M. దూరంలో జంగారెడ్డిగూడెం రోడ్-రోడ్‌కు ఆనుకొని గాలాయగూడెం దగ్గరలో 50 సెంట్లు భూమి, 40 కొబ్బరి మొక్కలు గలది అమ్మకము. ✆ 94906 49097.

ఏలూరు వద్ద విజయరాయిలో సంవత్సరానికి 20 లక్షల ఆదాయం వచ్చు 40 ఎకరముల కొబ్బరి, కోకో తోట అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 95737 48705.

భూమి అమ్మకం
పాలకోడేరు గ్రామం (పాలకోడేరు మండలం) నందు గరగవేని గడి ఎదురుగా, తణుకు-భీమవరం R&B రోడ్‌కి చేర్చి, పంటకాలువ మరియు డ్రెయిన్ సరిహద్దులుగల 4.5 ఎకరముల భూమి అమ్మకమునకు కలదు. సదరు భూమి Ice Plants, Cold Storage Plants, రైస్‌మిల్లు స్టోరేజ్ మరియు షెడ్స్, Petrol Bunk & Layouts కి అనువైనది. ఆసక్తి గలవారు ఈక్రింది నెంబరును సంప్రదించగలరు.
9396333346

PLOT FOR SALE

500 SqYrds NW Corner Plot with 15Ft Roads in Rd No.4 Telecom Colony, Vatluru for Sale. Contact 9849744794.

150 Sq.Yards Plot for sale in 12th Line, Santhinagar, Eluru for Commercial/ Residential purpose. Ph: 7671888686, 8019951605.

253Sq.Yds in Nidadavole. West Face. 6000/- Per Sq.Yd. Near Bhimunidora Thumu Road. Contact: 9703994466.

రాజమండ్రి అతిదగ్గరలో నామవరం ఊరిని ఆనుకుని DTCP అప్రూవ్డ్ అన్ని ఫేసింగ్‌ల ప్లాట్స్ అమ్మకం. పొలంపై ఫైనాన్స్ సౌకర్యం కలదు. ✆ 76600 54949, 83414 22111.

నరసాపురంనకు 6 కి॥మీ॥ దూరంలో తారురోడ్డుకి ఆనుకొని 15 సం॥ల వయస్సు గల 40 సెంట్ల మామిడితోట (సెంటు లక్షన్నర) అమ్మకమునకు కలదు. ✆ 90148 85336.

జనచైతన్య, పెద్దంబర్‌పేట, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, తారామతి పేట, హైదరాబాద్ చుట్టుపక్కల ప్లాట్లు కొనబడును. 9247446108 B.N.Rao.

పేరుపాలెం బీచ్ రోడ్డుకి చేర్చి తూర్పు రోడ్ ఫేసింగ్ గల 75 సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. Cont:79813 62225.

ఏలూరు– తంగెళ్ళమూడి 50వ డివిజన్ ఉమానగర్ నందు 192 చ॥గ॥ల్లో గల 4 పోర్షన్స్ బిల్డింగ్ అమ్మకం. వివరాలకు సంప్ర॥ ✆ 73961 21580, 98488 38212.

ఏలూరు గవరవరం చైతన్య టెక్నోస్కూలు ఎదురుగా ఈస్ట్ ఫేస్ గల 208 చ॥గ॥ల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 78428 12612.

కొవ్వూరు మండలం, కొత్తనందమూరు చివర Idea టవర్ పక్కన 146 చ॥గ॥ S/F స్థలం అమ్మకమునకు కలదు. Cont. Cell: 77310 61453, 99084 72114.

బాగ్‌హయత్‌నగర్, మునగనూర్ కోహెడ, కుంట్లూరు, పసుమాముల, తారామతిపేట అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాలలో ప్లాట్లు కొనబడును. 9848975789/ 9182402290.

తాడేపల్లిగూడెం దగ్గరలో KN రోడ్ ప్రక్కన 2600 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. సెల్: 99085 27427.

అమరావతి – విజయవాడ రహదారిలో మద్దూరు గ్రామ కంఠంకంలో ఇన్నర్‌రింగ్ రోడ్‌ను ఆనుకొని, పూలింగ్ ల్యాండ్, సచివాలయానికి అతి దగ్గరలో CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. 98481 84569.

ఏలూరు తంగెళ్ళమూడి క్రాంతి నగర్‌లో 165 చ॥గ॥ దక్షిణం, పడమర వైపు రోడ్లుగల స్థలము అమ్మబడును. సెల్: 77806 08816, 98485 33799.

ఏలూరు తంగెళ్ళమూడి మావయ్య గారి తోటలో తూర్పుఫేస్ గల 352 చ॥గ॥ స్థలం అమ్మబడును. సెల్: 90008 22846, 73825 81451.

GNT-VJA **హైవేలో** కాజ దగ్గర హాయ్‌లాండ్ వెనుక SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో సీడ్ CRDA అప్రూవల్‌తో య.114 గేటెడ్ కమ్యూనిటి వెంచర్లు విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ ✆ 92999 96160.

APCRDA **అప్రూవ్డ్** 114 ఎ॥ల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ రాజధాని హద్దుగా హ్యాయిలాండ్, కాజా టోల్‌గేట్ నుండి లే అవుట్ మధ్యగా సెక్రటరేట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ యాక్సిస్ రోడ్ కలదు. 60% LIC లోన్‌తో ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ అమ్మకమునకు కలదు. 90109 00026.

1,50,000/- రూ. కట్టి 150 గ॥ రిజిస్ట్రేషన్ చేసుకోండి. అమరావతి ఐకాన్ బ్రిడ్జి, ఊరు, ఇళ్ళ దగ్గర హౌసింగ్ ప్రాజెక్టు, మిగిలినవి సులభ వాయిదాలు. ఆటో, బస్ సౌ. (నో బ్రోకర్స్). ✆ 95507 63551.

పాలకొల్లు– వరిధనంరోడ్‌లో లయన్స్‌నగర్ నందు తారురోడ్డుని ఆనుకొని ఉన్న 200 చ॥గ॥ స్థలం మొత్తంగా కాని, సగంగాకాని అమ్మకం E/F, N/F అనుకూలం. ✆ 95337 53289/ 96666 43505.

ఏలూరు తంగెళ్ళమూడిలో పడమర ఫేసింగ్ గల 120 చ॥గ॥ (19x57) స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 91821 08441, 96403 32436.

భీమవరం బైపాస్ రోడ్డుకు సమీపంలో 350 చ॥గ॥ ఏకమొత్తంతో గాని, విడివిడిగా గాని అమ్మబడును. ✆ 99125 27248.

ఏలూరు– కలపర్రు టోల్ ప్లాజా దగ్గర ద్వారకా ఎస్టేట్ నందు పడమర ఫేస్ 200 గజముల స్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 99852 11272, 97052 70043.

నరసాపురం టౌన్, రుస్తుంబాదాలో చర్చి ఎదురుగా వీధిలో చ॥గ॥ 1310, చ॥గ॥ 200 స్థలంలు బ్యాంక్ వేలం ద్వారా తక్కువ ధరకు అమ్మబడును. సం॥ 70130 74801.

ఏలూరు తంగెళ్ళమూడి బిష్మపురి కాలనీలో ప్లాట్‌నెం-J-18 350 చ॥గ॥ క్లియర్ టైటిల్ గల స్థలము అమ్మబడును. ✆ 94930 07861.

ఏలూరు సత్రంపాడు SBI కాలనీ ఆనుకొని తూ॥ఫే॥ 33 ft రోడ్ DTCP అప్రూవ్డ్ 293 గ॥ స్థలం (E/W 55, N/S 48) ఏకంగా, విడిగా 24/55 2 బిట్లు: ✆ 92465 32124.

ఏలూరు క్రాంతినగర్‌లో తూర్పు ఫేసింగ్ 40 అ॥రోడ్డు 45X60 కొలతలు గల 302 చ॥గ॥ స్థలము అమ్మకమునకు కలదు. ✆ 98481 09049.

తణుకు– చివటంరోడ్ గమిని స్పిన్నింగ్ దగ్గర ఐశ్వర్యనగర్‌లో పడమర రోడ్, ఉత్తరం పార్క్ 330 చ॥గ॥ స్థలం అమ్మకంనకు కలదు. ✆ 77320 03310.

తణుకు దగ్గర రేలంగి గ్రామం అచ్చుకొట్ల వారివీధిలో మెయిన్‌రోడ్‌కు దగ్గరగా 383 చ॥గ॥ స్థలం రెండు భాగాలుగా కాని/ఏకమొత్తంగా అమ్మకం. ✆ 94413 88763.

పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, వాడపల్లి గ్రామంలో ప్లాట్ అమ్మకమునకు కలదు. Contact Cell: 95810 55494, 95537 46222.

స్థలం మరియు ప్లాట్లు అమ్మబడును

ఆచంట సెంటర్‌కి దగ్గరగా మెయిన్‌రోడ్ ప్రక్కన లేఅవుట్‌లో పార్క్‌కి ఎదురుగా ఒకే బ్లాకులో 9 సైట్లు (సుమారు 2000 చ॥గ॥) విడివిడిగాగాని ఏకమొత్తంగా గాని అమ్మబడును. DTCP అప్రూవ్డ్.

Cell: 89717 41111 99850 66847

SHOP FOR SALE

ఏలూరు–1 టౌన్‌లో శ్రీ కనకదుర్గ క్లాత్ సెంటర్ షాపు అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రదించండి సెల్ నెంబర్: 94405 41566.

WANTED

ఏలూరు శాంతినగర్‌లో 300, 400 చ॥గజాలు స్థలం కావలెను. సంప్ర॥ 93465 64545, 94913 74174.

LEASE/SALE


SCHOOL FOR SALE- LEASE

1700 yards Ground Floor RCC Building Sale-or Lease.

Contact: 95730 72768



LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్సు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.



ఏలూరులోని సత్రంపాడు I.T.I. ప్రక్కనగల Excise కాలనీలో రెండు సింగిల్ బెడ్‌రూం పోర్షన్‌లు అద్దెకు కలవు. ✆ 8333829323.

ఏలూరు– గులాబీతోట కలగర రత్తయ్యనగర్ ప్లాట్ నెం:21 రోడ్ నెం:6 లక్ష్మి నిలయం నందు (ఎంప్లాయిస్‌కు మాత్రమే) అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 77023 76625.

ఏలూరు సత్రంపాడు సిద్ధార్థ స్కూల్ ఎదురుగా మండవ వారి వీధి, మండవ టవర్సులో 3BHK ఫ్లాట్ నెం: 401 అద్దెకు కలదు. ✆ 94937 42370.

ఏలూరు– శాతవాహన నగర్ లునాని బిల్డింగ్ దగ్గర 3 BHK లగ్జరీ ఇండిపెండెంట్ హౌస్ 1st ఫ్లోర్ అన్ని వసతులు గలది అద్దెకు కలదు. ✆ 94901 35767.

COMMERCIAL

ఏలూరు– N.R. పేట - ఫైర్‌స్టేషన్ సెంటర్ (9X27 అ॥) గల షాపు కార్పొరేట్ కంపెనీస్, ఇన్సురెన్స్ ఆఫీసులకు కార్ పార్కింగ్ గలది అద్దెకు కలదు. ✆ 98486 11744.

ఏలూరు– పవరుపేట కరూర్‌వైశ్య బ్యాంక్‌రోడ్‌లో గ్రౌండ్ & 1st ఫ్లోర్ ఒక్కొక్క ఫ్లోర్ 2000 sftల బ్యాంక్స్, ఫైనాన్స్, హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్స్‌కు, షాప్స్‌కు అన్ని వసతులుగల బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ 94407 66789.

పిఠాపురం మెయిన్ రోడ్‌నందు 2800 చదరపు అడుగులలో పది పడకలు, ఆపరేషన్ థియేటర్ మరియు అన్ని సదుపాయాలు గల నర్సింగ్ హోమ్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7032111608

ఏలూరు – R.R. పేట అతిథి హోటల్ రోడ్ సిండికేట్ బ్యాంక్ ప్రక్కన బిల్డింగ్‌లో ఒక్క పోర్షన్ & 2 షాప్స్ అద్దెకు కలవు. ✆ 94401 80657, 99492 26900.

ఏలూరు RRపేట వేంకటేశ్వర స్వామి గుడి స్ట్రీట్‌లో ప్రముఖ నర్సింగ్ హోంలో సగ భాగం బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 94401 80657, 99492 26900.

గొడౌన్‌లు అద్దెకివ్వబడును

ఉంగుటూరు మండలం చేబ్రోలు లోని దూబచర్ల రోడ్‌లో గల

9,700 చ॥అ॥ గొడౌన్ = 1

7,500 చ॥అ॥ గొడౌన్‌లు = 2

పై మూడు గొడౌన్స్ విడివిడిగా అద్దెకివ్వబడును

సెల్: 9866311366



తణుకులో తొలగించిన షాపునందు ఫ్యాన్సీ ఐటమ్స్ స్టాక్ పూర్తిగా అమ్మకంనకు కలదు. సంప్ర॥ 91778 81079.



WANTED A.C, LED, Washing Machine Technician for East & West Dist. Qul: I.T.I, Diploma Electronics & Related Subjects. ✆ 79899 97441.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

Wanted Teachers for High School Telugu Elementary Hindi and P.E.T. Sunshine E.M. School, Eluru-1. ✆ 94412 66123.

Wanted Lady Teachers to Teach Primary Classes. sub: Science, English. Q: B.Ed/ D.Ed/P.G/ Degree. Variant Primary School, RR Pet, Eluru. Ph: 97059 12338.

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

Lady Graduate Teacher to teach 3rd Class with E.M. Background and a Lady P.E.T., to Handle Games and Sports in a Reputed School in Eluru. ✆ 94407 11899.

Wanted Sales Managers-1, Sales Executives-3 for Tarun Motors, Authorised Dealer for Mahindra First Choice Wheels Ltd, Attractive Salary + Incentives. Cont: 95051 82958.

Wanted Experienced Collection Executives for Jangareddy Gudem, Koyyala Gudem, Buttaya Gudem. ✆ 74161 31233, 97055 10872.

Wanted Computer or Tab Operators Qul: any Degree or Inter Pass or Fail. Field Work Cont: 96666 78145.

హైదరాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు/ బేబీకేర్: చిన్నపిల్లలను చూసు కొనుటకు కేర్‌టేకర్స్/ ఆయామ్మలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు. నర్సులకు ANM, GNM, B.Sc జీతం: 20,000/- నుండి 25,000/- వరకు Age: 25+35Y, 1 సం॥ Exp కల్గి ఉండాలి. ఏజెంట్స్ కూడా సంప్రదించగలరు. కూకట్‌పల్లి. ✆ 9963489661/ 9966568882

ఏలూరు మినీ బైపాస్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న లీలా శ్రీకృష్ణ ఆటో ఏజెన్సీస్‌లో చేయుటకు I.T.I. ఎలక్ట్రికల్ ఫ్రెషర్స్/ అనుభవం, 5 సం॥ అనుభవంగల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ 93468 12178.

1st Step షోరూమ్ భీమవరం నందు పనిచేయుటకు సేల్స్‌బాయ్స్, సేల్స్‌గాల్స్ కావలెను. P.P.రోడ్డు, భీమవరం. సంప్ర. ✆ 80085 94094.

విజయవాడలో ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు గార్డ్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్, Ex. సర్వీస్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 83743 79642, 88868 26666.

జంగారెడ్డిగూడెంలో శ్రీరామచంద్ర విద్యా సంస్థల నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన Maths, English, Social studies బోధించుటకు హైస్కూల్ టీచర్స్ కావలెను & PET Male వార్డెన్‌లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కలక్షన్ క్లర్క్‌లు కావలెను. ఇంటర్వ్యూ తేది 22-08-17 నుండి 31-08-17 వరకు 9 గం॥ల నుండి శ్రీరామచంద్ర విద్యా సంస్థలు, అశ్వారావుపేట రోడ్, జంగారెడ్డిగూడెం. సం॥ 97035 19056, 94942 67628.

తణుకు– ప్రముఖ ఎయిర్ కండీషన్ కంపెనీల్లో పనిచేయుటకు Ac సీనియర్ టెక్నీషియన్స్ కావలెను. తణుకు లోకల్, పరిసర ప్రాంతాల వార్కి ప్రాధాన్యత. ✆ 98481 41328.

తణుకు ఇంజినీరింగ్ కన్సల్‌టెన్సీ నందు పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం తెలిసిన రిసెప్షనిస్ట్ కావలెను. ✆ 91601 52999.

Wanted: PFC Managers- 25 సం॥ Xth పాసై, పాన్‌కార్డు ఉండి మార్కెటింగ్ చెయ్యగల పు/స్త్రీ మండలాల వారీగా కావలెను. విశ్వనాధశర్మ: 70132 67589, 94416 77945.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

చాగల్లులో ప్రముఖ బ్యూటీపార్లర్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన బ్యూటీషియన్ కావలెను. వసతి + భోజనం సౌకర్యం కలదు. ఉచిత అడ్వాన్స్ కోర్సు నేర్పించబడును. ✆ 91336 01514, 96527 28996.

ఏలూరు వీనస్ ఆక్వాలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేయుటకు M/F B.Sc (BZC)/ Inter (BZC) అర్హత గలవారు కావలెను. ✆ 83281 98634.

ముసలివారికి, మంచానఉన్న వారికి సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+వసతి+జీతం. ✆ 91216 39596, 90630 10428.

ఏలూరులో ఎక్కౌంట్స్ ఆఫీసు నందు పనిచేయుటకు టెలీకాలర్స్, తెలుగు/ఇంగ్లీషు డి.టి.పి. ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (బి.కాం, MBA చదివిన వారు) MS Excel నందు అనుభవం కల్గిన వారు కావలెను. ✆ 85001 32868.

ఏలూరులో ఎక్కౌంట్స్ ఆఫీసు నందు పనిచేయుటకు Tally, (ERP 9) MS-Office వచ్చిన వారు స్త్రీ/పురుషులు కావలెను. Q: B.Com చదివిన వారు. వ: 27 సం॥ ✆ 94938 34444.

భీమవరం శ్రీశ్రీనివాసా మినీ ట్రాన్స్‌పోర్ట్ నందు పనిచేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 98481 05141, 99519 77222.

Idea కంపెనీ నందు ఏలూరు నగరంలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. శాలరీ 10 వేలు to 12 వేలు. స్మార్ట్ ఫోన్ కలిగి ఉండవలెను. ✆ 98481 03805.

Idea కంపెనీ నందు జంగారెడ్డిగూడెం, పరిసర ప్రాంతాలలో సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. జీతం: 10 to 12 వేలు, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. ✆ 98481 03196.

ఏలూరులో ప్రముఖ మొబైల్ నెట్‌వర్క్ ఆఫీసు నందు పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్, వాక్ చాతుర్యం, చొరవ, ఉత్సాహం కలిగి డిగ్రీ పాసైన స్త్రీ అభ్యర్థులు, స్థానికులు కావలెను. సంప్ర॥ 98485 82834.

కొయ్యలగూడెం, దొండపూడి బజాజ్ మరియు హీరో షోరూం నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్లు, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మెకానిక్‌లు, రిసెప్షనిస్టులు కావలెను. జీతం 6 వేలు నుండి 10 వేలు వరకు. వసతి సదుపాయం కలదు. ఫోన్: 99483 80199.

రాజమండ్రిలో గల కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్‌కు ప॥గో॥ జిల్లాలో పనిచేయుటకు PRO's కావలెను. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, దేవరపల్లి వారికి ప్రాధాన్యత. Qul: డిగ్రీ. ఇంటర్వ్యూ: 28-8-17. 10 a.m. to 5 p.m. Dr. చిన సుబ్బారావు హాస్పిటల్, కొయ్యలగూడెం. సెల్: 93944 66488.

చౌదరి హోంకేర్‌సర్వీస్ హైదరాబాద్‌లో ఓల్డేజ్‌హోంలలో, ఇండ్లలో, వృద్ధులకు సేవచేయుటానికి, వంట చేయడానికి, పిల్లలని చూసుకోవటానికి (స్త్రీ/పు) పనివారు కావలెను. సంప్ర॥✆ 70754 55533/ 7893578818.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

B.Sc నర్సింగ్, GNM, ICUలో అనుభవం కల్గిన నర్సులు & లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సాయి స్ఫూర్తి మల్టీస్పెషాలిటీ హాస్పటల్ J.R.G. ✆ 95159 12789, 98493 33134.

షిర్డిసాయివృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి కేర్‌టేకర్స్, నర్సులు, డ్రైవర్స్ ఆయాలు భార్యభర్తలు కావలెను. 9246585901/ 9391036931

వైజాగ్, ఋషికొండ బీచ్ దగ్గర నూతనంగా పెట్టబోయే హోటల్‌లో పనిచేయుటకు రాజుల మాంసాహార వంటకాలు రుచికరంగా చేయగలిగిన వంటవాళ్ళు కావలెను. వివరాలకు సంప్రదించండి: 80087 67555.

ఏలూరులో ప్రముఖ జ్యూయలరీ షాపు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అభ్యర్థులు (M/F) కావలెను. సంప్ర॥ 88851 17227.

ఏలూరులో నూతనముగా ప్రారంభించ బడుతున్న హేమ జ్యూయలర్స్ (చందన ప్రక్కన) లో పనిచేయుటకు అనుభవముగల స్త్రీ/ పురుష అభ్యర్థులు కావలెను. సంప్ర॥ 98481 47485.

దేవరపల్లిలో ఫైనాన్స్ కంపెనీ ఇన్‌ఛార్జిగా & కలక్షన్ చేయుటకు & బైక్ మెకానిక్స్ (దేవరపల్లి దగ్గరవారు) కావలెను. Ph: 08813- 273225, 99898 32777.

గీతాంజలి జూనియర్ & డిగ్రీ కాలేజీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన కంప్యూటర్ & అక్కౌంట్సు ఫ్యాకల్టీ కావలెను. సెల్: 90597 22623.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

విజయవాడ, గుంటూరులలో ఇళ్ళలో వృద్ధులకు సేవచేయుటకు 20 నుండి 40 సం॥లు వయస్సు కలిగిన ఆడ, మగ, నర్సులు కావలెను. సంప్ర: 90523 30665.

గుంటూరు ప్రముఖ లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు లేడివంట మాస్టర్ & లేడి హెల్పర్స్, పనివారు కావలెను. ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. Q:10th, ఇంటర్ ఫ్రీరూమ్, ఫ్రీ మీల్స్ ✆ 95506 80098.

సిటీ కేబుల్‌లో పనిచేయుటకు కలెక్షన్ ఏజెంట్లు, సూపర్‌వైజర్లు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్. అర్హతను బట్టి జీతం ఇవ్వబడును. సాయి విష్ణు వాచ్ కంపెనీ, చందన బ్రదర్స్ ప్రక్కన, ఏలూరు-,1. ✆ 81437 64563.

భీమవరంలో షోరూమ్‌లో వర్క్ చేయుటకు సేల్స్ & టెలీకాలింగ్ స్టాఫ్ (M/F),ఆఫీస్‌లో అందమైన రిసెప్షనిస్ట్‌లు కావలెను. Qly: ఇంటర్. Cont: డికార్ - డెకార్స్, ఉండి రోడ్. ✆ 86883 33334.

పనివారు కావలెను: వంటపని, చిన్నపిల్లలను లేదా వృద్ధులను, పేషెంట్స్‌ను చూడటానికి 25 - 50 సం. స్త్రీలు ఆధార్‌తో సంప్ర. జీ: 8 వేలు - 10 వేలు. విజయవాడ, ✆ 91335 68881.

విజయవాడలో ఆఫీసర్‌కి ఇంట్లోఉండి ఇంటిపని, వంటపని చేయుటకు Female పర్సనల్ సెక్రటరీ కావలెను. రూం+ భోజనం, జీతం: 15,000/- ✆ 99898 19753.

ఇందుబాల TVS షోరూం, పాలకొల్లులో వర్క్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్-10, రిసెప్షనిస్ట్సు -2, వెంటనే కావలెను. ✆ 90103 11184.

ఏలూరు – శనివారపుపేటలో ఇంటిలో ఉండి పనిచేయుటకు పని మనిషి కావలెను. రూం + భోజన సదుపాయం కలదు. సంప్ర॥ 85559 97854.

శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ లి. తణుకు వార్కి 6వ తరగతి పాసై 26 సం॥లోపు వయస్సు వర్కర్లు కావలెను. జీతం రోజుకి రూ. 300, పర్మినెంటు 3 సం॥లకు జీతం నెలకి రూ. 13,000.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

ఏలూరు 1 టౌన్‌లో గల ఐడియా షోరూంలో పనిచేయుటకు అనుభవం గల టెలికాలర్స్ (10), ఫ్రంట్ డెస్క్ ఎగ్జిక్యూటివ్స్ (10), (F.D.E.) ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (10). అ: ఏదైనా డిగ్రీ లేక అనుభవం ఉన్న వారు. ✆ 98480 07516.

శ్రీరామ్‌చిట్స్‌లో Full Time/ Part Time పనిచేయుటకు W.G. జిల్లాలో అన్ని మండలాలలో డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ (విద్యార్హత అవసరం లేదు. వయస్సు 30 సం॥ పైన) కావలెను. మార్కెటింగ్ & సేల్స్ రంగంలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. (జీతం) 5,000/- నుండి 40,000/- వరకు. సం॥ 98666 33076, 98853 64143.

ఏలూరు M.R.C. Yamaha నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటీవ్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ: 28-8-17 ఉ॥ 10 గం నుండి సా॥ 5 గం ల వరకు MRC AUTO MOBILES, రైల్వేట్రాక్ రోడ్ ఏలూరు-2. ✆ 88866 45456.

నిడదవోలు బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ/పురుషులు) కావలెను. ✆ 88859 59588, 93909 29044.

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ (DSA)కి పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఏజెంట్స్ కావలెను. P/F, Sal/ కమీషన్ బేస్. ✆ 99493 73676.

తాడేపల్లిగూడెంలోని ROMAN ISLAND బ్రాండెడ్ రెడిమెడ్ షోరూంనకు ఎక్స్‌పీరియన్స్ సేల్స్ మేనేజర్ మరియు సేల్స్‌మెన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 96526 27292.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

ప్రముఖ డాక్టర్‌గారి ఇంటిలో పనిచేయుటకు 18 సం॥ నుండి 25 సం॥లోపు అమ్మాయి కావలెను. జీతం: 5 వేలు - 7 వేలు, ఉచిత వసతి + భోజనం. Cell: 99664 72999.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఏలూరు– RRపేట ఆఫీస్‌కు టెలికాలర్‌గా స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: 10th +, 30 సం॥లోపు జీ: 5,000, ఇన్‌సెంటివ్స్. ఏలూరు వార్కి ప్రాధాన్యత. ✆ 83339 35119.

న్యూస్ ఇండియా రాజకీయ, సామాజిక, సంచలన జాతీయ మాసపత్రికకు జిల్లా రిపోర్టర్లు/ సిటీ/ పట్టణ రిపోర్టర్లు యాడ్ ఎగ్జి॥లు/ ఫ్రాంఛైజీలు కావలెను. ✆ 9177911069/ 9492114052

భీమవరం రెస్టారెంట్లో వెజ్, నాన్‌వెజ్ కర్రీస్ మాస్టర్స్, ఇండియన్ చైనీస్ మాస్టర్స్, కర్రీపాయింట్ పార్శిల్ సెక్షన్‌లో లేడీస్ కావలెను. 99127 44447.

ఏలూరు– విజయహస్పటల్స్ కొరకు అనుభవం కల్గిన PRO's ఆప్తాలిమిక్ అసిస్టెంట్స్ ANM'S కంప్యూటర్ పరిజ్ఞానం గల రిసెప్షనిష్టు కావలెను. ✆ 94401 84356.

సావిత్రి ఎంటర్‌ప్రైజెస్– తణుకు (బాయిస్ హైస్కూల్ ఎదురుగా) షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అనుభవాన్ని బట్టి జీతం. 08819 224979, 98481 72255.

ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ తణుకు బ్రాంచి నందు పనిచేయుటకు మార్కెటింగ్ (M) అభ్యర్థులు కావలెను. అనుభవం గల లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత. ✆ 99855 98728.

Idea ఆఫీసు–తణుకు నందు పనిచేయుటకు సేల్స్, సర్వీస్, టెలికాలింగ్, బిల్‌కలెక్షన్‌కు యువతీ, యువకులు కావలెను. కాంటాక్ట్ సెల్: 99481 07199.

సూర్య హాస్పిటల్ కొవ్వాక (ఏలూరు నుండి 7 కి.మీ.) నందు పనిచేయుటకు ANM, GNM, B.Sc నర్సులు (F), DMLT, MLT, ల్యాబ్‌టెక్నీషియన్ మరియు X-Ray టెక్నీషియన్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 94905 20771.

అర్జంటుగా కావలెను Rjy, KKD (ఈస్ట్, వెస్ట్) ఏలూరు, విజయవాడ ప్రైవేటు కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA బి.టెక్ జీ: 15,000/- - 35,000 ✆ 95023 44908/ 88853 94861.

పెరవలి రెడ్‌రోజ్ ఇ.మీ. స్కూల్ నందు 3 to 5th మ్యాథ్స్ బోధించుటకు టీచర్స్ కావలెను. 99634 62474.

సెక్యూరిటీ గార్డ్సు కావలెను. కనీసం 10th చదివి 5.6' ఎత్తు కలిగి అనుభవం ఉన్న లేకున్న మరియు Ex ఆర్మీ/ సర్వీస్ డిస్ కంటిన్యూ అభ్యర్థులు కావలెను. బాలాబాలాజీ టెక్స్‌టైల్స్, తణుకు. సెల్: 96766 59966.

ఏలూరు గడియారం స్థంబం దగ్గర జ్యూయలర్ షాపులో పనిచేయుటకు 10th చదివిన యువతి కావలెను. ✆ 95737 46746.

MARKETING/SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ACCOUNTING

టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

MORE CLASSIFIEDS 11





అందరివాడికి

ఆత్మీయ సత్కారం







సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి







విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు



గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్లు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలోమీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





ఆకట్టుకున్న గిరిజన నృత్యం



ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే



హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా... మనకు తెలిసిన పేరే... మరి తెలియని ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాబాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది

– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?

రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?

లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.59 పై॥


అంగన్‌వాడీ బాలల సామర్థ్యాలపై పరిశీలన

- వివరాల నమోదుకు ప్రత్యేక యాప్
- ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: "అత్యంత ముఖ్యమైన విషయం. అంగన్‌వాడీ యాప్‌ను వెంటనే అప్‌లోడ్ చేసుకోండి. ఆయా కేంద్రాల్లో బాలల సామర్థ్యాలను పరిశీలించి సదరు యాప్‌లో అప్‌లోడ్ చేయండి. ఈ విషయంలో ఏమైనా సందేహాలుంటే వెంటనే సంబంధత స్కూలు కాంప్లెక్సుల సీఆర్‌పీలను సంప్రదించండి" గత కొద్దిరోజులుగా జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారుల నుంచి వస్తున్న సమాచారం. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల బాలల వ్యక్తిగత సామర్థ్యాల పరిశీలన కోసం ఒక కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చారు. దీని అమలు బాధ్యతలను ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించడం వల్ల పాఠశాలల్లో బోధన, పర్యవేక్షణ కుంటుపడుతుందని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ యాప్‌లో మూడు స్థాయిల్లో కలిపి మొత్తం 36 ప్రశ్నలుంటాయి. గ్రామంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సందర్శించి సదరు 36 ప్రశ్నలను ప్రతి చిన్నారిని అడగాల్సి ఉంటుంది. ఇవన్నీ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు సరాసరిన మూడు నిమిషాల సమయాన్ని కేటాయిస్తే ఒక్కో విద్యార్థికి సుమారు 1.45 గంటల వ్యవధి పడుతుంది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కనీసం 20 నుంచి 30 మంది వరకు బాలలుంటారు. దీనిలో రోజుకు 5 నుంచి 8 మంది విద్యార్థులను మాత్రమే ప్రశ్నించడానికి వీలవుతుంది. ఈ విధంగా ఒక అంగన్‌వాడీ కేంద్రంలో వివరాల నమోదుకు మూడు రోజులు పడుతుంది. ఒక్కో గ్రామంలో ఒకటి నుంచి మూడు వరకు అంగన్‌వాడీ కేంద్రాలుంటాయి. అంటే ఈ లెక్కన అన్ని కేంద్రాల్లో బాలబాలికల సామర్థ్యాలను పరిశీలించడానికి ఐదు నుంచి పది రోజుల వరకు పడుతుంది. ఇన్ని రోజులపాటు ప్రభుత్వ ప్రాథమికస్థాయి పాఠశాలల విద్యార్థులకు చదువు ఎవరు చెబుతారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

సాంకేతిక లోపాలతో ఇబ్బందులు

జిల్లాలో పరిపాలనాపరంగా దాదాపు అన్నిరకాల కార్యకలాపాలను సాంకేతిక విధానాలతో అమలు చేస్తున్నారు. ఈ ప్రక్రియల్లో సాంకేతిక లోపాలతో సిబ్బందికి తరచూ ఇబ్బందులు తప్పడం లేదు. చిన్నారుల సామర్థ్యాల పరిశీలన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విషయంలోనూ సాంకేతిక సమస్యలు ఉత్పన్నం అయితే ఈ ప్రక్రియలో మరింత ఆలస్యం తప్పదు. ఈ నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు రోజులతరబడి ఈ ప్రక్రియను నిర్వహించాల్సి వస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని చెబుతున్న అధికారులు ఉపాధ్యాయులకు సంబంధంలేని ఇలాంటి పనులను అప్పగించడం ఎంతవరకు సబబని అంటున్నారు.



అంగన్‌వాడీ చిన్నారుల వివరాల నమోదు చేసే యాప్

ప్రగతి పరిశీలన కోసమే..

అంగన్‌వాడీ బాలల ప్రగతి, సామర్థ్యాల పరిశీలన కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. కలెక్టర్ భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారు పనిచేసే పాఠశాలలకు సమీప అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి బాలబాలికల సామర్థ్యాలను పరిశీలించాల్సి ఉంటుంది. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా ఆ వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రధానోపాధ్యాయులు నిర్ణీత కాలవ్యవధిలో ఈ పనులను పూర్తిచేస్తే పాఠశాలల్లో విద్యాబోధనకు ఏమాత్రం విఘాతం కలగదు.

- ఆర్ఎస్ గంగాభవాని, జిల్లా విద్యాశాఖాధికారి


నిమ్మకాయల ధరలు



ఏలూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం నిమ్మకాయల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

గరిష్ఠం	రూ. 4200
మోడల్(సగటు)	రూ. 3000
కనిష్ఠం	రూ. 200

చేపల ధరలు (భీమవరంలో)



(కిలో రూపాయల్లో)

శీలావతి	– రూ.105
బొచ్చె	– రూ.110
మోసు	– రూ.60
ఫంగస్	– రూ.60
కొర్రమేను	– రూ.350
పండుగొప్ప	– రూ.370
పీతలు	– రూ.500

వెనామీ రొయ్యలు

20 కౌంటు	– రూ.710
30 కౌంటు	– రూ.420
40 కౌంటు	– రూ.380
50 కౌంటు	– రూ.340
60 కౌంటు	– రూ.320
70 కౌంటు	– రూ.280
80 కౌంటు	– రూ.250
90 కౌంటు	– రూ.230
100 కౌంటు	– రూ.210

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	26-08-17	26-08-17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,785	రూ. 27,765
24 క్యారెట్ల బంగారం	రూ. 29,720	రూ. 29,700
వెండి కిలో	రూ. 39,000	రూ. 39,600

పొగాకు ధరలు



జిల్లాలోని అన్ని పొగాకు వేలం కేంద్రాల్లో శనివారం జరిగిన పొగాకు అమ్మకాలధరలు కేజీ ఒక్కింటికి రూ.లలో.

వేలం కేంద్రం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర	సగటు ధర
దేవరపల్లి	198	105	176.15
గోపాలపురం	195	103	178.26
కొయ్యలగూడెం	198	107	174.35
జంగారెడ్డిగూడెం-1	196	105	175.27
జంగారెడ్డిగూడెం-2	197	100	160.87

క్షీరారామంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

పెదగోపురం ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి వి.శివశంకర్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు కోట నాగబాబు ఆలయ చరిత్ర వివరించారు. అభిషేక పండితులు భమిడిపాటి వెంకన్న, మద్దూరి సూరిబాబు వేద ఆశీర్వాద వచనం పలికి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఆయన వెంట హౌకోర్టు న్యాయవాది ఎస్.వి.ఆర్.సుబ్రహ్మణ్యం, నరసాపురం అదనపు జడ్జి నరసింహారావు, నరసాపురం సబ్‌జడ్జి కేశవాచార్యులు, పాలకొల్లు అదనపు జూనియర్ సివిల్‌జడ్జి బి.విజయలక్ష్మి, సీఐలు బి.కృష్ణకుమార్, కె.రజనీకుమార్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డి.సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.


హైకోర్టు న్యాయమూర్తి శివశంకర్‌కు వేద ఆశీర్వాదం పలుకుతున్న అర్చకులు

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఆకలి తీర్చే అన్నదాన పథకం అభివృద్ధికి దాతలు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు అన్నారు. ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకి శనివారం రూ.3.01 లక్షల విరాళం సమకూరినట్లు ఆయన తెలిపారు. కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన నాళ్ళ బాలాజీ కృష్ణ రూ.1.01 లక్షలు, నూజివీడు మండలం సీతారామపురానికి చెందిన అపిర్నేటి రాధాకృష్ణమూర్తి రూ.లక్ష, పాలకొల్లు మండలం కోవాడకు చెందిన దండు వీరావతమ్మ రూ.లక్ష అందజేసినట్లు వివరించారు. దాతలకు ఆయన ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేశారు. శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకి ఓ భక్తుడు రూ.1.01 లక్షల విరాళం అందజేశారు. పాలకొల్లు మండలం బల్లిపాడు సర్పంచి కలిదిండి రామసత్యనారాయణ రాజు, హిమబిందు దంపతులు ఈ విరాళాన్ని అన్నదానం సూపరింటెండెంట్ కె.వి.ఎల్.ఎన్.రాజుకు శనివారం అందజేశారు. ఈసందర్భంగా రాజు దాతకు స్వామి వారి ప్రసాదాలు, అన్నదాన పత్రాన్ని అందజేశారు.


దాతకు నిత్యాన్నదానపత్రం అందజేస్తున్న సూపరింటెండెంట్ రాజు

పాలకొల్లు కొబ్బరి మార్కెట్



కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	9,300
పాత కాయ చిన్నసైజు	8,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	8,300
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

'టేకు' బ్యాంకు సభ్యులకు పది శాతం డివిడెండ్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ది ఏలూరు కో-అపరేటివ్ అర్బన్ (టేకు) బ్యాంకు సభ్యులకు పది శాతం డివిడెండ్‌ను ప్రకటించినట్లు ఆ బ్యాంకు చైర్మన్ అంబికా ప్రసాద్ చెప్పారు. బ్యాంకు మహాజన సభను ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో శనివారం నిర్వహించారు. అధ్యక్షత వహించిన అంబికా ప్రసాద్ మాట్లాడుతూ ఆర్‌బీఐ అనుమతితో పాలకొల్లు, జంగారెడ్డిగూడెంలలో బ్యాంకు శాఖలను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్యాంకునకు సంబంధించి 2016-17 ఆర్థిక సంవత్సరపు వార్షిక నివేదికను, ఆటిట్ రిపోర్టును సమావేశంలో నివేదించారు. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాలకు బడ్జెట్‌లను, 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నికర లాభాల పంపకం, వ్యయం తదితర వివరాలను సభ్యులకు వివరించారు. బ్యాంకు సిబ్బందికి బోనస్‌ను ప్రకటించారు. బ్యాంకు సభ్యులు ఎం.రామకృష్ణ, పి.సుబ్రహ్మణ్యం సలహాలు, సూచనలు అందించారు. సీఈవో ఎం.అచ్యుతరావు, సంచాలకులు ఎ.నాగమోహన్, జె.మోహన్‌విఠల్, పి.నాగభూషణరావు, వీఎంవీ ప్రసాద్, కె.అమరేశ్వరరావు, మహ్మద్ సలీం, వి.గంగా సరళ, పీఎస్ ప్రకశరావు, సీవీఎస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర -84, రిటైల్ ధర -99, చికెన్ విత్ స్కిన్ - 139, చికెన్ స్కిన్‌లెస్ - 163



భీమవరంలో విద్యార్థుల అవగాహన ప్రదర్శన

అక్రమ మద్యం నియంత్రణపై ప్రదర్శనలు

ఏలూరు నగరం, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సారా, అక్రమ మద్యం నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎక్సైజ్ అధికారులు శనివారం 48 మండలాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. నరసాపురం, భీమవరం, పాలకొల్లు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రదర్శనల్లో విద్యార్థులు, మహిళలు, ఎక్సైజ్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

● ఎక్సైజ్ అధికారులు శనివారం జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. నరసాపురం ఎక్సైజ్‌స్టేషన్ పరిధి కేపీ పాలెంలో భూక్యా శ్రీనివాసరావు అనే వ్యక్తిని అరెస్టుచేశారు. 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

ప్రజా సంక్షేమమే భాజపా లక్ష్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని, వాటి ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా చూసే బాధ్యత అనుబంధ కమిటీలదేనని భాజపా జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. శనివారం భీమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలకు ఆర్థిక చేయూత ఇవ్వాలనేది ప్రధాని మోదీ సంకల్పం అన్నారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అనుబంధ కమిటీల నియామక ప్రక్రియ పూర్తి కావచ్చిందని అన్నారు. త్వరలో మండల స్థాయి కమిటీలను నియమించనున్నట్లు చెప్పారు. అనంతరం బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కోమటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓబీసీ జిల్లా మోర్చా నూతన కమిటీ నియామకం జరిగింది. ఇందులో ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు చొప్పున ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నారు. వారికి శ్రీనివాసవర్మ నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లూరి సాయిదుర్గరాజు, బి.సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషా).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ యోగమంత్ర (ఉ.6:00)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
★ హోమియో (మ.2:00)
★ ఆయుష్ (మ.2:30)
★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిదా దేవాలయం, ఒమాహా, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి టీవీ — **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్-2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

స్టార్ మా — **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO — ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

స్టార్ మూవీస్ — ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB — ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా — ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంబంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– కె.బాలబ్రహ్మం, పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్ల చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరీకరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– కిల్లి లక్ష్మణ్, ఏరువాక కేంద్రం, విజయనగరం

రహదారి ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు


కొత్త వాహనం రిజిస్ట్రేషన్‌కు డిజిటల్ సంతకం చేస్తున్న మంత్రి జవహర్

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : జాతీయ రహదారుల్లో జరుగుతున్న రహదారి ప్రమాదాల నియంత్రణకు అతి వేగాన్ని గుర్తించే పరికరాలను, కెమెరాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కేఎస్ జవహర్ అధికారులను ఆదేశించారు. రవాణాశాఖ అధికారులతో ఏలూరు ఆర్టీవో కార్యాలయంలో శనివారం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా నియంత్రించేందుకు రవాణ, పోలీసు శాఖలు సమర్థ వంతంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా రహదారి భద్రతపై యువత, పాఠశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఇదే సమయంలో అతివేగంగా, మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి అపరాధరుసుం విధించాలన్నారు. రవాణాశాఖ ఉప కమిషనర్ ఎస్.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు కలెక్టర్ అధ్యక్షతన రవాణ, పోలీసు, ఎక్సైజ్, పంచాయతీరాజ్, వైద్యఆరోగ్య, రహదారులు భవనాలు, విద్యాశాఖాధికారులతో ప్రతినెల సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతనెలలో అన్నిశాఖల సమన్వయంతో నిర్వహించిన డ్రంక్, డ్రైవ్ తనిఖీల్లో 2,508 కేసులు నమోదు చేశామన్నారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు కలెక్టర్ సూచించిన విధంగా కరపత్రాలు, పుస్తకాలను రూపొందించి జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా అన్ని పాఠశాలలకు పంపించామన్నారు.

ఆఫ్‌లైన్‌లోనూ ప్రత్యేక సంఖ్యలు పొందే వెసులుబాటు

రాష్ట్ర వ్యాప్తంగా ఇంత వరకు ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న ప్రత్యేక సంఖ్యల(ఫ్యాన్సీనెంబర్లు)ను ఇకపై ఆఫ్‌లైన్ విధానంలో పొందేందుకు వెసులుబాటు కల్పించినట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ తెలిపారు. తన కొత్త వాహనం రిజిస్ట్రేషన్ కోసం ఆయన శనివారం ఏలూరు ఉప రవాణా కమిషనర్ కార్యాలయానికి మంత్రి స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే ప్రత్యేక సంఖ్యలు పొందే విధానం అమలు చేయడం వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. దీనిపై వారు స్పందించి ఆన్‌లైన్ కేటాయింపుల అనంతరం మిగిలిన ప్రత్యేక సంఖ్యలను ఆఫ్‌లైన్‌లో రిజిస్టరు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు చెప్పారు. ఈ విధానం రాష్ట్రమంతా అందుబాటులోకి రావడంతో వాహన యజమానులు తమకు కావాల్సిన సంఖ్యలు పొందే వెసులుబాటు కలిగిందన్నారు. అనంతరం మంత్రి తన వాహనానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

యుద్ధప్రాతిపదికన పునరావాస పనులు

కలెక్టర్ భాస్కర్


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పునరావాస పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే, రహదారుల నిర్మాణ పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను సత్వరమే పూర్తిచేసి స్థానికులు ఆ గృహాల్లో ప్రవేశించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఐదు కాలనీలకు సంబంధించి రూ.125 కోట్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో నిర్వాసితునికి రూ.2.84 లక్షల వ్యయంతో ఐదు సెంట్ల భూమిలో ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. ఈ నమూనాకంటే ఎక్కువ స్థలంలో లబ్ధిదారుడు ఇల్లు నిర్మించుకోవాలని భావిస్తే అందుకయ్యే ఖర్చును లబ్ధిదారుడు భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంపై లబ్ధిదారులతో అధికారులు చర్చించి వారి నిర్ణయాలను పదిహేను రోజుల్లోగా నివేదించాలని ఆదేశించారు. కాలనీల్లో ముందుగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టాలని, తర్వాత రహదారులు, వీధి దీపాలు, సామాజిక భవనాలు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. పట్టణ పేదల గృహనిర్మాణ పథకం కింద నిర్మించనున్న ఇళ్లకు సంబంధించి భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సేకరించిన భూముల వివరాలను ఆయా పురపాలక సంఘాలకు, ఏపీ టిడ్కోకు అప్పగించాలన్నారు. భూసేకరణ పూర్తయిన పట్టణాల్లో లబ్ధిదారుల జాబితాలను అనుసరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని పురపాలక సంఘాల అధికారులను ఆదేశించారు. నిడదవోలు-భీమవరం, నరసాపురం-భీమవరం-ఆకివీడు మధ్య రైల్వే డబ్లింగ్ పనులకు సంబంధించిన భూమిని సేకరించి అప్పగించినట్లు చెప్పారు. ఆ మార్గంలో పనులు పూర్తయ్యేలా రైల్వే శాఖాధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. నరసాపురం-భీమవరం రహదారి విస్తరణ విస్తరణకు సంబంధించి భూసేకరణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఏలూరు మండలం మల్కాపురం, జాలిపూడి, చాటపర్రు రహదారి నిర్మాణానికి సంబంధించి ఎల్‌వోసీని వెంటనే సమర్పించాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ నిర్మలను ఆదేశించారు.

ఉపాధి కూలీలకు అక్షరాస్యత కార్యక్రమాలు

జిల్లాలో 11 లక్షల మంది ఉపాధి కూలీలకు అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కె.భాస్కర్ చెప్పారు. డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి వచ్చే ఏడాది మార్చిలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో ఉత్తీర్ణత సాధించేవారికి రెండోస్థాయి పరీక్ష నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ఉపాధి కూలీల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని డ్వామా పీడీ వెంకటరమణను ఆదేశించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజి కింద ఇచ్చిన రుణాల్లో ఓడీగా రూ.2.6 కోట్లను వసూలు చేయాల్సి ఉండగా కేవలం రూ.42 లక్షలు మాత్రమే వసూలు చేయడంపై కలెక్టర్.ాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణపవరం, పెంటపాడు, నరసాపురం, తాళ్లపూడి, తాడేపల్లిగూడెం తదితర మండలాల్లో నిర్దేశించిన లక్ష్యాలకన్నా తక్కువగా వసూలు చేశారని తెలిపారు. వచ్చేవారాని పూర్తిస్థాయిలో సొమ్ము వసూలు చేయకపోతే సంబంధిత ఉద్యోగుల జీతం నుంచి వాయిదాల పద్ధతిలో సొమ్ము వసూలు చేస్తామని హెచ్చరించారు. అన్న సంజీవని మందుల దుకాణాలపై కలెక్టర్ సమీక్షిస్తూ తణుకు తదితర ప్రాంతాల్లో అన్నసంజీవని దుకాణాలు రెండేసి చొప్పున ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

❖ జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొవ్వూరు, సిద్ధాంతం రేవుల అభివృద్ధికి సంబంధించిన టెండర్లను వచ్చేవారానికల్లా పిలవాలని అధికారులను ఆదేశించారు. దొంగరావిపాలెం, పెదమల్లం ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులను జులై మాసాంతానికి పూర్తిచేయాలని ఆదేశించినా నేటివరకు ఎందుకు పూర్తిచేయలేకపోయారని అధికారులను ప్రశ్నించారు. సెప్టెంబరు నెలాఖరుకల్లా పనులను పూర్తిచేయాలని పర్యాటక శాఖ ఈఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. పోలవరంలో బోటింగ్ పాయింట్, వసతి గదులు తదితర పనులను సకాలంలో పూర్తిచేయాలన్నారు. పేరంటాలపల్లికి వచ్చే పర్యాటలకు అన్నిరకాల వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో అలసత్వంపై తాఖీదులు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు విషయంలో అలసత్వం ప్రదర్శించే విద్యాశాఖాధికారులకు తాఖీదులు జారీచేస్తామని కలెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. జిల్లాలో విద్యాకార్యక్రమాల అమలు తీరుపై కలెక్టరేట్‌లో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు సంబంధించి గతవారం నిర్వహించిన సమావేశంలో ఇచ్చిన నివేదికలనే ఈ వారం సమర్పించడం ఏమిటని మండల విద్యాశాఖాధికారులను ప్రశ్నించారు. ఈ విషయంలో అలసత్వం వహించిన ఎంఈవోలకు తాఖీదులు జారీచేయడంతోపాటు ఎంఈవోలతో పనులు చేయించుకోవడంలో విఫలమైనందుకు జిల్లా విద్యాశాఖాధికారికి తాఖీదు జారీచేస్తున్నట్లు చెప్పారు. విద్యాకార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో విద్యాశాఖాధికారులతో పాటు ఎస్ఎస్ఏ అధికారులుసైతం విఫలం అవుతున్నారన్నారు. మండల ప్రధాన కేంద్రాల్లో నివాసముండని ఎంఈవోల జీతాలు నిలుపుదల చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. డీఈవో అనుమతిలేనిదే ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల ప్రధాన కేంద్రాలను దాటి వెళ్లకూడదని చెప్పారు. ఉపాధ్యాయులకు వేలిముద్రల హాజరు విధానాన్ని నూరుశాతం అమలయ్యేలా చేయాలని ఆదేశించారు.

❖ గ్రామ పంచాయతీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో చెత్త నిల్వచేసే షెడ్ల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ దీపాల ఏర్పాటుకు ఆయా గ్రామ పంచాయతీలు వెంటనే ఆమోదం ఇవ్వాలని చెప్పారు.

❖ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భీమవరం, తణుకు ప్రాంతాల్లో పరిశ్రమల నుంచి వచ్చే మురుగునీరు బయటకు పోయేలా ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, పట్టణ ప్రాంతాల నుంచి వెలువడే మురుగు తాగునీటిలో కలవకుండా సముద్రంలో కలిసేలా చర్యలు చేపట్టాలన్నారు. యనమదుర్రు కాల్వ కాలుష్యానికి గురికాకుండా తగు చర్యలు చేపట్టాలనిన చెప్పారు. యనమదుర్రు కాల్వను కొందరు ఆక్రమిస్తే అధికారులు పట్టించుకోకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

అగ్రిగోల్డ్ బాధితుల ధర్నా

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు తగు నష్టపరిహారం ఇవ్వాలని అగ్రిగోల్డ్ డిపాజిట్‌దారుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితులు చేపట్టిన బస్సు యాత్ర ఏలూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద శనివారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ నిర్వాహకులు చేసిన మోసం కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన, మరణించిన వారి కుటుంబాలవారికి రూ.6 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డిపాజిట్‌దారులకు 120 రోజుల్లో సొమ్ము తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పిన మాటలను ఆచరణలో చూపలేకపోయిందని విమర్శించారు. రూ.20 వేలలోపు పొదుపుదారులకు రూ.1180 కోట్లను అడ్వాన్సుగా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. సంస్థ కీలక సంచాలకుడు ఎ.సీతారామారావుతోసహా అగ్రిగోల్డ్ యాజమానులందరిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెంట్లు, డిపాజిట్‌దారుల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా ఆత్మహత్యలను నివారించేందుకు ఈనెల 16న ఇచ్ఛాపురంలో బస్సు యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాత్ర సెప్టెంబరు 17న అనంతపురంలో ముగుస్తుందని చెప్పారు. అగ్రిగోల్డ్ ఆస్తులను సత్వరమే ప్రభుత్వం వేలంవేసి బాధితులందరిని ఆదుకోవాలన్నారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లు, డిపాజిట్‌దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జయసింగ్, కార్యదర్శి నాగలక్ష్మి, సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, జిల్లా నాయకుడు జీవీఎల్ నరసింహారావు, సీపీఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ) జిల్లా నాయకుడు యు.వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

ఉప విద్యాశాఖాధికారుల సమావేశం వాయిదా

ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపై సమీక్షించే నిమిత్తం శనివారం నిర్వహించాల్సిన ఉపవిద్యాశాఖాధికారుల సమావేశం పలు కారణాలరీత్యా వాయిదా పడింది. పాఠశాలలవారీగా ఉపాధ్యాయుల సర్దుబాటుపై ముందుగా ఆయా మండలాల విద్యాశాఖాధికారుల నుంచి తగు వివరాలను సేకరించి వాటిని ఉపవిద్యాశాఖాధికారులు పరిశీలించి నివేదికలను తనకు అందజేయాలని డీఈవో ఆర్ఎస్ గంగాభవాని డీవైఈవోలను ఆదేశించారు. ఉపవిద్యాశాఖాధికారులు అందజేసే నివేదికలపై తుది పరిశీలనచేసి అవసరం ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తారు. ఈ దృష్ట్యా ఉపవిద్యాశాఖాధికారుల సమావేశాన్ని నిర్వహించే తేదీని తదుపరి తెలియజేస్తామని డీఈవో చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా ప్రమాదంలో గాయపడిన అతని తల్లి పరిస్థితీ విషమంగా ఉంది. పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం (పాత బూర్గంపాడు మండలం) సీతారామనగరానికి చెందిన బద్దేపాటి సుజాత ఆమె కుమారుడు సత్యవర్ధన్(18) ద్విచక్ర వాహనంపై టి.నర్సాపురంలోని కుమార్తె వద్దకు బయలుదేరారు. అశ్వారావుపేట మండలంలోని ఆసుపాక నందిపాడు సమీపంలోకి రాగానే వారి వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. సత్యవర్ధన్ తలకు బలమైన గాయమవడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తల్లి సుజాత పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యవర్ధన్ భౌతిక కాయానికి పంచనామా నిర్వహించేందుకు అశ్వారావుపేటకు తరలించారు. ఎస్సై సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆవుదూడపై లైంగిక దాడి

నాగులగూడెం(జంగారెడ్డిగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం అర్బన్), న్యూస్‌టుడే: నోరులేని మూగజీవంపై పైశాచికత్వంతో లైంగిక దాడికి ఒడిగట్టారు. జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెంలోని తన పొలంలో కట్టివేసి ఉన్న ఆవుదూడపై శుక్రవారం రాత్రి కొందరు యువకులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు రైతు ముల్లంగి ఆనందరెడ్డి తెలిపాడు. సంఘటనా స్థలంలో నిందితులకు సంబంధించిన లోదుస్తులు ఉన్నాయి. ఆవుదూడపై అఘాయిత్యానికి పాల్పడటంతోపాటు పక్కనే ఉన్న రబ్బరు ట్యూబుతో తీవ్రంగా గాయపరిచారు. శనివారం ఉదయం గమనించిన రైతు లక్కవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాయంత్రం పోలీసులు సంఘటనా స్థలంలోకి వచ్చి నిందితుల ఆనవాళ్లను స్వాధీనం చేసుకున్నారు. డాగ్‌స్క్వాడ్‌ను తీసుకువచ్చి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. జరిగిన ఘటనపై పశువైద్య నిపుణులు డా.శ్రీనివాసన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా లైంగిక దాడి జరిగిన మాట వాస్తవమేనని, ఆవుదూడ గర్భసంచికి గాయం అయితే మరణించే అవకాశం ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు.

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం



ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

- ★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

- ★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

- ★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

- ★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

- ★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

- ★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

- ★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

- ★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.
- ★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.
- ★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.
- ★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.
- ★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.
- ★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

- ★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
- ★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మెటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

- ★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

- ★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
- ★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.


A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

Award, Reward మధ్య తేడా..?

Writer

- M. Suresan





K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.
2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.


Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.


తాడేపల్లిగూడెం అప్పారావువీధిలో లంబోదరుడు


ఏలూరు కూరగాయల మార్కెట్ మండపం వద్ద బారులు తీరిన భక్తులు


తీపర్రులో విద్యాగణపతి


ఏలూరు చేపల మార్కెట్ వద్ద..

ఏకదంతాయ.. బహురూపాయ


ఉండ్రాజవరం: వినాయక ప్రతిమను తరలిస్తున్న యువకులు


తణుకు కొచ్చెర్లకోట వారివీధిలో భారీ గణపతి


ఏలూరు గాంధీ మైదానం వద్ద...


ఏలూరు కుండీ సెంటర్‌లో మట్టి గణపతి విగ్రహం


నరసాపురం: దర్గా సమీపంలో ఆదిశేష సహిత గణనాథుడు


ఏలూరు గోషాయి సిద్ధలింగేశ్వర మఠం వద్ద..


ఏలూరు రామకోటి కూడలి మండపం వద్ద భక్తుల రద్దీ


విఘ్నేశ్వరునికి ఎన్నో నామాలు.. అంతకు మించిన రూపాల్లో లంబోదరుడు కొలువయ్యాడు. జిల్లా అంతటా గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. మక్కువైన స్వామిని ఇష్టమైన రూపాల్లో మండపాల్లో కొలువుదీర్చి పూజలు చేస్తున్నారు.


పాలకొల్లు త్యాగరాజభవనం సమీపంలో నెలకొల్పిన 27 అడుగుల భారీ మట్టి గణనాథుడు


నరసాపురం అంకానివారి పాలెంలోని నవధాన్యాల గణపయ్య


తాడేపల్లిగూడెం సీతారాంపేటలో ఏక దంతుని విగ్రహం


ఏలూరు సత్రంపాడు వద్ద ప్రత్యేక అలంకరణ


పాలకొల్లు రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 54 అడుగుల భారీ మట్టి గణనాథుడు


భీమవరం: చినఅప్పారావుతోటలో వీణపాణిగా వినాయకుడు